TITLE-CODE:-TELTEL12326

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY




విలేకరులు కావలెను....

'నమస్తే భారత్' తెలుగు దినపత్రికలో
పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌ల నుండి
జిల్లా స్టాప్ రిపోర్టర్లు మరియు బ్యూరో ఇన్చార్జిలు కావలెను..
మండల కేంద్రాల్లో ప్రధాన పట్టణాల్లో టౌన్ రిపోర్టర్లు
నియోజకవర్గ ఇంచార్జీలు, మరియు జిల్లా క్రైమ్ రిపోర్టర్ కావలెను..
అనుభవం, ఆసక్తితో పాటు నిబద్ధత కలిగిన జర్న లిస్టులు కావలెను
స్క్రిప్ట్ రైటింగ్ తప్పనిసరి వచ్చి ఉండాలి - సంప్రదించవలసిన
ఫోన్ నెంబర్లు : 94906 17567 – 86868 61338



| మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 246 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు | గురువారం, నవంబర్, 21, 2024 | పేజీలు : 8 | వెల : రూ. 4 /- |
|---|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 1 | ISSUE NO : 246 | CHIEF EDITOR : CHINNABABU | Thursday,November,21,2024 | PAGES : 8 | RS : 4 /- |

రష్యాపై దాడి చేస్తే అణు దాడి

# తప్పదు!

- అమెరికా, నాటో మిత్రపక్షాలకు హెచ్చరిక
- అణు దాడి నిబంధనలను సరళతరం చేసిన పుతిన్
- కీలక పత్రాలపై సంతకాలు

మాస్కో : అణ్వాయుధాల వినియోగానికి సంబంధించిన నిబంధనలను సరళతరంచేసే పత్రాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంతకాలు చేశారు. అణ్వాయుధ దేశం మద్దతుతో ఏ దేశమైన రష్యాపై దాడి చేసినట్లైతే ఆదాడిని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని పుతిన్ హెచ్చరించారు. రష్యాపై పెద్దఎత్తున వైమానిక దాడికి దిగినట్లైతే వెంటనే తాము అణ్వాయుధాలను వినియోగిస్తామని హెచ్చరించారు.
ఈసందర్భంగా కొత్త అణు విధానాన్ని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి వెయ్యి రోజులు పూర్తయిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. పైగాఅమెరికా సరఫరా చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులతో రష్యాలోని లక్ష్యాలపై దాడి చేసేందుకు ఉక్రెయిన్‌ను అనుమతిస్తూ బైడెన్ నిర్ణయం తీసుకున్న వెంటనే పుతిన్ ఈ చర్యలు చేపట్టారు.





# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కేసీఆర్

- రుణమాఫీపై చర్చ చేద్దామా
- నీవెంత అభివృద్ధి చేశావో.. నేనెంత చేశానో చర్చిద్దాం
- వేములవాడ రాజనన్ననూ మోసం చేసిన కేసీఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందిరి లెక్కలు తీస్తున్నాం... అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో
- సిఎం రేవంత్ విమర్శలు

వేములవాడ, : ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలుబయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలం గాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాద యాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11 వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణ మాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



ఐదు దశాబ్దాల తర్వాత తొలిసారి గయానాలో పర్యటించిన ప్రధానిగా

# మోదీ రికార్డు

- గయానా రాజధాని జార్జ్‌టౌన్‌కు చేరుకున్న ప్రధాని
- మోదీకి ఘనస్వాగతంతోపాటు గార్డ్ ఆఫ్ ఆనర్
- గయానా పార్లమెంటులో ప్రసంగించనున్న మోదీ
- ఆ దేశ అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీతో ద్వైపాక్షిక చర్చలు

**ఢిల్లీ:** గత 56 ఏళ్లలో గయానాను సందర్శిం చిన తొలి భారత ప్రధానిగా నరేంద్రమోదీ రికార్డులకెక్కారు. బుధవారం గయానా రాజధాని జార్జ్‌టౌన్‌కు చేరుకున్న మోదీకి ఘన స్వాగతంతోపాటు గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. విమానాశ్రయంలో గయానా అధ్యక్షుడు మొహమద్ ఇర్ఫాన్ అలీ భారత ప్రధానికి స్వాగతం పలికారు.




ఢిల్లీలో తీవ్ర వాయు

# కాలుష్యం...

50 శాతం ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హెూం ప్రకటించిన సర్కార్

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత రోజు రోజుకీ క్షీణిస్తోంది. బుధవారం వరుసగా మూడో రోజుకూడా కాలుష్యం క్షీణించి ప్రమాదకరస్థాయిలో కొనసాగు తోంది. ఢిల్లీ – ఎన్సీఆర్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 450 కంటే ఎక్కువగా నమోదైంది. పలు ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి మరింత ఎక్కువగానే ఉంది.సోమవారం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (490) స్థాయితో పోలిస్తే మంగళవారం 460తో స్వల్పంగా మెరుగుదల నమోదైంది.



ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు

# మరిచిపోను

- గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా
- ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

*అమరావతి, నవంబర్ 20 : గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు.*





గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన

# హైకోర్టు

26వ తేదీకి కోర్టు వాయిదా

## ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారింది..

### కేంద్ర హెూంమంత్రిపై ఢిల్లీ సీఎం ఫైర్

న్యూఢిల్లీ, నవంబర్ 20 : ఢిల్లీ నగరం గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారిందని ఢిల్లీ సీఎం అతిశీ అన్నారు. ఢిల్లీ లా అండ్ ఆర్డర్‌ను చేతిలో పెట్టుకుని కేంద్రం ఏం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ఇటీవల ఢిల్లీలో హత్యకు గురైన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన అతిశీ.. కేంద్ర మంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ఇటీవల సుందర్‌నగరిలో ఇద్దరు యువకులు ఓ మహిళను వేధిస్తుండగా ఆమె కుటుంబీకులు, బంధువులు మందలించి పంపించారని, అది మనుసులో పెట్టుకున్న ఆ ఇద్దరు యువకులు తిరిగి కత్తులతో వచ్చి దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలో 28 ఏళ్ల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని అతిశీ వెల్లడించారు. మృతుడి కుటుంబాన్ని కలిసిన ఆమె రూ. 10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు రాజధానిగా మారిందని, నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయిందని అన్నారు. నేరస్థులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నుంచి తాను ఓ విషయం తెలుసుకోవాలని అనుకుంటున్నానని, ఢిల్లీ శాంతిభద్రతల బాధ్యత ఆయన చేతుల్లో పెట్టుకుని ఏం చేస్తున్నారని అతిశీ ప్రశ్నించారు. ఆయనకు ఎన్నికల ప్రచారం మీద ఉన్న ధ్యాస ఢిల్లీలో శాంతిభద్రతలపై లేదని విమర్శించారు.



కాంగ్రెస్ నేత చిదంబరానికి

# హైకోర్టులో ఊరట

## జనవరి 22కి వాయిదా

న్యూఢిల్లీ, నవంబర్ 20 : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించిం ది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది.

హైదరాబాద్, నవంబర్ 20,: దీపావళి బాంబులు అన్నారు. ఏ టైమ్‌లో ఏదైనా జరగొచ్చు అన్నారు. కేటీఆర్ అరెస్ట్ ఖాయమన్నారు. ఓ నాలుగు రోజుల హడావుడితో..తెలంగాణ పొలిటికల్ మూడ్‌నే మార్చేశారు కాంగ్రెస్ నేతలు. సీన్ కట్ చేస్తేకేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే సిచ్యువేషన్ ఎలా ఉంటుందని లెక్కలు వేసుకుంటున్నట్లు తెలుస్తోంది.ప్రభుత్వాన్ని నిత్యం ఏదో ఒక ఇష్యూతో ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేస్తున్న..కేటీఆర్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపాలని కాంగ్రెస్‌లో ఒక వర్గం నేతలు బలంగా డిసైడ్ అయ్యారట. గత సర్కార్ హయాంలో కేటీఆర్ నిర్వహించిన మంత్రిత్వ శాఖల్లో అక్రమాలపై ఆయనను అరెస్ట్ చేస్తే అంతా సైలెంట్ అయిపోతారని భావించారట.



కేటీఆర్ అరెస్ట్ పై..

# యూ టర్నేనా

## కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత రేవంత్ రెడ్డికి లేదు

# ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



నమస్తే భారత్, మంచిర్యాల బ్యూరో:–కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని విమర్శించే అర్హత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని భారతీయ జనతా పార్టీ (బిజెపి) జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కిషన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పోరు బాట పడితే అప్పుడు రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సమైక్య ఆంధ్రకు మద్దతు తెలిపి, తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేయాలని చూసిన తెలంగాణ ద్రోహి అని విమర్శించారు. కిషన్ రెడ్డి చిన్న స్థాయి కార్యకర్త నుండి అనేక ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ, ప్రజలతో మమేకమై, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్రమంత్రిగా ఎదిగిన నాయకుడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలను వంద రోజులు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను మోసం చేసి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువై ఏడాది గడుస్తున్నా మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్, రైతులకు 15000 రూపాయల రైతు భరోసా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయడంలో పూర్తిగా విఫలమై, అన్ని వర్గాల ప్రజలు మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు మతిభ్రమించి, బిజెపి నాయకుల పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ బీజేపీ పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో వడ్ల కొనుగోలులో 5 నుండి 7 కిలోలు కట్టింగ్ పెడితే, రైతులు తరపున బిజెపి పోరాడితే అప్పుడు కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వహించిందని ఘాటుగా విమర్శించారు. బిజెపి పార్టీ ప్రతి ఆరు నెలలకు వరి ధ్యానం కొనుగోలు సమయంలో ప్రతి మండలంలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి, వారి సమస్యలను అధికారులు తీసుకువెళ్లి, ఆ సమస్యల పరిష్కారిని కృషి చేస్తున్నామని తెలిపారు. బిజెపి నాయకులుపై మరొకసారి విమర్శలు చేస్తే సహించలేదన్నారు. ఎన్నికల సమయంలో అన్ని రకాల వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి, నేడు కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పి, రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని ఆరోపించారు. అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసే వరకు రైతుల పక్షాన బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, దుర్గం అశోక్, పత్తి వెంకటకృష్ణ, ఆకుల అశోక్ వర్ధన్, ఎనగందుల కృష్ణమూర్తి, వెంకటరమణ రావు, జోగుల శ్రీదేవి, శ్రీకృష్ణదేవరాయలు, రాచర్ల సంతోష్, అక్కల రమేష్, బింగి ప్రవీణ్, మోటపలుకుల గురువయ్య, వంగపల్లి వెంకటేశ్వరరావు, అశ్విన్, సత్రం రమేష్, దార కళ్యాణి, బుడిమే విజయ్, బేర రామన్న, శైలేంద్ర సింగ్ లు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




నమస్తే భారత్/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం విద్యార్థుల చేత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలు చేయించారు. స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో కూడా ప్రతిజ్ఞ చేశారు. ఎలాంటి మత్తు పదార్థాలను వాటి అమ్మకం రవాణా తదితర కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాలుపంచుకోమంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఆరోగ్య కరమైన జీవితం గడిపేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఇంటర్ నెట్ మాధ్యమాన్ని వ్యక్తి గత సామాజిక వికాసానికి మాత్రమే ఉపయోగిస్తామని ఇంటర్ నెట్ నందు అశ్లీల అసభ్యకరమైన విషయాల నుండి దూరంగా ఉంటూ తోటి విద్యార్థులను కూడా వీటి నుంచి దూరంగా ఉంచేందుకు కృషి చేస్తామని విద్యార్థులు తెలిపారు. ప్రతి ఒక్కరి వ్యక్తి గత స్వేచ్ఛను గౌరవిస్తామని పిల్లల పై లైంగిక వేదింపులు నేరంగా భావిస్తున్నామని తెలిపారు. వ్యక్తి గత భద్రతా గురించి అప్రమత్తంగా ఉంటూ ఇతరుల రక్షణకు తోడుగా ఉంటామని ఎలాంటి లైంగిక వేదింపులు తమ దృష్టికి వచ్చినా భయపడకుండా ఫిర్యాదు చేస్తామన్నారు. ఇట్టి విషయాలు పట్ల ఎల్లప్పుడూ బాధ్యతగా వ్యవహరిస్తామని తమ కుటుంబం పాఠశాల సమాజం తెలంగాణ రాష్ట్రం మాతృభూమి భారతదేశం గర్వించేలా ఉంటామని విద్యార్థులు ఆరాధ్య తెలుగులో ఇంగ్లీష్ హిమ వర్షిని, సీమా నౌషిన్ ఉర్దూలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు ప్రసన్న, నీలా నుసరత్, విజయలక్ష్మి, సరస్వతి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

# భూమి పూజ కార్యక్రమంలో భాగస్వాములు కండి

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు




నమస్తే భారత్, మంచిర్యాల బ్యూరో:–జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న మాత శిశు ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రజలందరూ ఈ భూమి పూజ కృతువులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ములుగు సీతక్కలు హాజరవుతున్నట్లు తెలిపారు. 650 పడకాల సామర్థ్యం గల ఆసుపత్రిని భవిష్యత్తులో 1200 పడకల స్థాయికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆసుపత్రి నిర్మా ణానికి 360 కోట్లు అవసరం కాగా, బడ్జెట్లో 50 కోట్ల రూపాయలు మం జూరు అయ్యాయని తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ రావు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అనుమతులు లేవని కేవలం మాతా శిశు ఆసుపత్రి నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉందని ఆరోపించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సైతం అనుమతులు ఉన్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. మంచిర్యాలను ఉత్తర తెలంగాణకు తలమానికంగా, మెడికల్ హబ్ చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగు తరాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. రెండున్నర ఏండ్లలో ఆసుపత్రి నిర్మాణం చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఈ సందర్భంగా ఆయన బిజెపి నేతలను ప్రశ్నించారు. తాను గెలిచిన 10 నెలల్లోనే హామీలు అమలు చేయలేదని విమర్శలు చేసే ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన కోట్ల ఉద్యోగాలు, స్విస్ బ్యాంక్ డబ్బు పంపిణీ ఏమైందని బిజెపి నాయకులను నిలదీశారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి గనులు ప్రైవేట్ పరం కాకుండా సింగరేణికే దక్కేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే గొప్పోలు కారని బిజెపి నేతలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు పటిష్ట బందోబస్తు

## రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి- భద్రతా, బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

నమస్తే భారత్, మంచిర్యాల బ్యూరో:–జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గురువారం సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు ఆసుపత్రుల శంకుస్థాపనకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి తెలిపారు. బుధవారం ఆయన మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్ తో కలిసి భద్రత, బందోబస్తు ఏర్పాట్లను, శంకుస్థాపన చేసే స్థలాన్ని, సభా వేదికను సందర్శించి, భద్రత, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై సంబంధిత అధికారులతో చర్చించి, మంత్రులు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీసు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, మంత్రుల పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ సిఐ ప్రమోద్ రావు, ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ లు పాల్గొన్నారు.



# సింగరేణి తోనే కోల్ బెల్ట్ ప్రాంతానికి మనుగడ

## సిపిఎం సంతకాల సేకరణకు విశేష స్పందన




నమస్తే భారత్, మందమర్రి:– సింగరేణి తోనే కోల్ బెల్ట్ ప్రాంతానికి మనుగడ ఉంటుందని, బొగ్గు గనుల వేలంపాటలను రద్దుచేసి, సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో చేస్తున్న సంతకాల సేకరణకు ఈ ప్రాంత ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ లు తెలిపారు. సింగరేణి పరిరక్షణకై సిపిఎం చేస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మూడవరోజు బుధవారం ఏరియాలోని సివిక్ కార్మికుల అడ్డాలో, మార్కెట్ ఏరియా, వివిధ బస్తీల్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ప్రాంతంలో వివిధ వృత్తులు, పనులు, వ్యాపారాలు, కూలి పనులు చేసుకుంటున్న వేలాది కుటుంబాలు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న బొగ్గు బ్లాకుల వేలంపాట మూలంగా భవిష్యత్తులో రోడ్డుపాలు కావడం జరగబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక బొగ్గు గనులు, విభాగాలు మూతపడడంతో కోల్ బెల్ట్ ప్రాంతం మనగాడకే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. హిందువుల కోసమే పని చేస్తున్నామని చెప్పుకుంటున్న బిజెపి మోడీ ప్రభుత్వం ఈ ప్రాంతంలో వేలాది మంది ఉన్న హిందువుల వారికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే బొగ్గు గనులు మూతపడి, కార్మికులతో పాటు వేలాది మంది ప్రజల ఉపాధి పోతుందని, కోల్ బెల్ట్ ప్రాంతమంతా జన సంచారం లేని ప్రాంతాలుగా, బ్రతుకుతెరువులేని ప్రాంతాలుగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కాస్త బతుకుదెరువును సైతం లేకుండా చేయడం కోసం బొగ్గు గనుల వేలంపాట పేరుతో కార్పొరేట్ సంస్థల అధిపతులైన అధాని, అంబానీ లకు కట్టబెట్టడం కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను బొంద పెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇదే కొనసాగితే కోల్ బెల్ట్ ప్రాంతంలో వివిధ వ్యాపారాలు, పనులు చేసుకుంటు బతుకుతున్న వారి జీవితాలు ఆగమ్యగోచరంగా మారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతము అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వేలం పాట రద్దు చేయాలని, సింగరేణికి బొగ్గు గనులు ఇవ్వాలని మాట్లాడలేదని విమర్శించారు. వీరి వైఖరి చూస్తుంటే బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు వేరైనా ఒకే ఎజెండాతో వారు పనిచేస్తునచనట్లుగా కనిపిస్తుందన్నారు. ప్రజలు, కార్మికులు ఈ మూడు పార్టీల వైఖరిని ఎండగట్టాలని, ప్రతి బొగ్గు గనులను సింగరేణికే ఇచ్చే విధంగా పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# కోల్ ఇండియాలో ఏరియా ఖ్యాతిని చాటాలి




నమస్తే భారత్, మందమర్రి:–ఏరియా క్రీడాకారులు, కల్చరల్ కళాకారులు కోలిండియా స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి ఏరియా ఖ్యాతిని చాటేలా చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఏరియా ఏజీఎం వెంకటరమణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు తెలిపారు. ఏరియా వర్క్ షాప్ లో గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో యూనియన్ పిట్ కార్యదర్శి సిహెచ్చి శర్మ అధ్యక్షతన స్పోర్ట్స్, బాడీ బిల్డింగ్, కల్చరల్ మీట్ లో కంపెనీ స్థాయిలో పాల్గొని, ప్రథమ బహుమతి సాధించి, కోల్ ఇండియాకు ఎంపికైన వర్క్ షాప్ లోని ఉద్యోగులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఏరియా ఏజీఎం వెంకటరమణ, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాడీ బిల్డింగ్ లో కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించిన బత్తుల వెంకటస్వామి ని శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. అదేవిధంగా కల్చరల్ వింగ్లో ఆర్కెస్ట్రాలో నైపుణ్యం ప్రదర్శించి, కంపెనీ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి, కోలిండియాకు ఎంపికైన దేవిడ్సన్ అండ్ బృందం సభ్యులైన సాధనవేణి ప్రభాకర్, హేమంత్ కుమార్, ఎగెట్టి రాజేశ్వరరావు, బాల్ బ్యాడ్మింటన్ లో ప్రథమ బహుమతి సాధించిన పెద్దపల్లి బానయ్య లతో పాటు కల్చరల్ టీం మేనేజర్, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లను, వెయిట్ లిఫ్టింగ్ కెప్టెన్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటరమణ, సత్యనారాయణ లు మాట్లాడుతూ, క్రీడలు, కల్చరల్ కార్యక్రమాలు ఆరోగ్యానికి, ఆనందానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. సింగరేణిలో క్రీడలకు, కల్చరల్ కళాకారులను సింగరేణి యాజమాన్యం ప్రోత్సహించి, సహకరిస్తుందని, ఏ ప్రభుత్వ రంగ సంస్థలలో ఇలాంటి ఆనవాయితీ లేదన్నారు. సింగరేణి మాత్రమే వీటిని ప్రోత్సహిస్తూ, సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్టింగ్ డివైజియం కృష్ణారెడ్డి, ఇంజనీర్లు శంకర మూర్తి, సత్య గౌడ్, నాగుల శ్రీనివాస్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ తోట వెంకటస్వామి, వర్క్ షాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి ఆదేశం...

# మాజీ ఎంపీపీ వన్నాడ శ్రీకారం

- చటాన్ పల్లి రైల్వే గేటు దగ్గర తాత్కాలిక మరమ్మత్తులు
- రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారుల ఇబ్బందులను చెక్
- దగ్గరుండి రోడ్డు మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టిన మాజీ ఎంపీపీ పొన్నాడ ప్రకాష్ గౌడ్



నమస్తే భారత్,షాద్ నగర్ నవంబర్20: ఎల్లప్పుడూ రద్దీగా ఉండే రోడ్డు గుంతల మయమయ్యింది. ప్రజల రాకపోకలకు వాహనదారులకు మరింత ఇబ్బందిగా మారింది. రాకపోగాలకు కష్టమైన ఈ తరుణంలో షాద్ నగర్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో ఫరక్ నగర్ మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ మట్టి పోసి గుంతల రోడ్డును చదును చేయించారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ పరిధిలోని చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో రోడ్డు గుంతల మయంగా ఉండటంతో మట్టి పోసి చదును చేయించారు. రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనుల్లో ఆలస్యం చోటు చేసుకుంటుందని.. అక్కడ ఉన్న రహదారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, కొంతమంది జర్నలిస్టులు శ్రీనివాస్, రమేష్, శివకుమార్ లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే ఎమ్మెల్యే ఆర్అండ్ బి డిఈ కి ఫోన్ చేసే క్రమంలోనే అన్న మీరు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదని తానే స్వయంగా మట్టిని తీసుకువచ్చి రోడ్డుపై పోసి చదును చేయిస్తానని మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేకు వివరించారు. దాంతో ఎమ్మెల్యే తక్షణవే ఆ పని చేయించి వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ తరువాత పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. అందులో భాగంగానే మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దాంతో వాహనదారులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్



నమస్తే భారత్, మంచిర్యాల బ్యూరో:–గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. బుధవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సెక్టోరల్ అధికారి సత్యనారాయణ మూర్తి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి మురళి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వయోజన విద్యాధికారి మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుండి గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాలలో మన ప్రాచీన చరిత్ర, మహనీయుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, ప్రపంచాన్ని నడిపిస్తున్న సైన్స్ కు సంబంధించిన పుస్తకాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చని, పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పత్రికలు, మెటీరియల్ ను వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు అడిచర్ల సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రిఆరా

నారాయణపేట జిల్లాలోని మాగనూరు హైస్కూల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థినీ విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని, కారణాలేమిటో దర్యాప్తు చేసి బాధ్యులెవరో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను సీఎం గారు ఆదేశించారు.



# సంపాదకీయం

## మాంద్యంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగం 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత తగ్గిందన్నది నిస్సందేహం. అమెరికాలోని కొందరు మితవాద ఆర్థికవేత్తలు సైతం 'ఇది దీర్ఘకాలిక మాంద్యం' అంటున్నారు (ఆ పదానికి వారిచ్చే నిర్వచనం వింతగా ఉంటుంది). ఈ అంశాన్ని కొన్ని గణాంకాల ద్వారా వివరించడం ఈ వ్యాసం ఉద్దేశం. జిడిపి ని (స్థూల జాతీయోత్పత్తి) లెక్కించే విధా నాలు ఆ యా దేశాల్లో చాలా వరకూ విశ్వసనీయత కలిగినవి కావు. ఇక మొత్తం ప్రపంచానికి సంబంధించి ప్రత్యేకంగా చెప్పనవసరమే లేదు. భారత దేశంలో అధికారిక లెక్కలను అనేకమంది పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు. అధికారులేమో 7 శాతం, ఆ పైబడి వృద్ధిరేటు ఉన్నట్టు చూపుతున్నారు. కాని ఈ పరిశోధకులు అది 4 శాతం నుండి 4.5 శాతానికి మించదని, ఈ పరిస్థితి గత కొన్ని సంవత్సరాలుగా ఇదే మాదిరిగా ఉంటోందని గట్టిగా చెప్తున్నారు. ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన గత కాలంతో పోల్చి నయా ఉదారవాద విధానాల కాలంలో జిడిపి వృద్ధిరేటు గురించి చంకలు గుద్దుకోవడం అర్ధం లేనిది. గత కాలంతో పోల్చితే వృద్ధిరేటు పెరిగింది పెద్దగా లేదు. పైగా అసమానతలు బాగా పెరిగిపోతున్నాయి. పోషకాహార లభ్యత గురించి లభిస్తున్న గణాంకాలను బట్టి శ్రామిక ప్రజానీకపు స్థితిగతులు బాగా క్షీణించాయని స్పష్టంగా చెప్పవచ్చు. అంత నిలకడ లేని ఈ జిడిపి గణాంకాలను పక్కనపెట్టి ప్రపంచ జిడిపి సంగతేమిటో చూద్దాం. ఇందుకోసం నేను ప్రపంచబ్యాంక్ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటున్నాను. 2015 నాటి ధరలు ఆ యా దేశాల్లో ఎలా ఉన్నాయో, పరిశీలించి, వాటిని 2015 నాటి డాలర్‌తో ఆ యా దేశాల కరెన్సీ మారకపు రేటును లెక్కలోకి తీసుకుని ఆ ప్రాతిపదికన జిడిపి లెక్కలను అంచనా కట్టారు. 1961 నుంచీ గడిచిన కాలాన్ని కొన్ని ఉప కాలాలుగా విభజించి ఆ యా ఉప కాలాలలో వృద్ధి ఏ విధంగా ఉన్నదీ పరిశీలించడం కొంచెం చిక్కులతో కూడుకున్న విషయమే. ఒక దశాబ్ద కాలాన్ని ఒక ఉప కాలంగా విభజిస్తే గనుక దానిలో ఒక సమస్య వస్తుంది. ఆ దశాబ్దపు మొదటి ఏడాది గనుక వృద్ధి రేటు బాగా తక్కువగా ఉంటే, దాంతో పోల్చినప్పుడు తక్కిన దశాబ్దకాలం యావత్తూ వృద్ధిరేటు చాలా ఎక్కువగా జరిగినట్టు లెక్క వస్తుంది. అందుచేత సరైన అంచనాలకు రావడానికి వీలుగా నేను 1961 నుంచీ గడిచిన కాలంలో బాగా ఎక్కువ వృద్ధిరేటు సాధించిన సంవత్సరాలను ఎంచుకున్నాను. ఆ విధంగా చూసినప్పుడు 1961, 1973, 1984, 1997, 2007, 2018 సంవత్సరాలలో అత్యధిక వృద్ధిరేటు జరిగినట్టు తేలింది. ఇప్పుడు వీటిలో ప్రతీ రెండింటి మధ్య కాలంలోని వృద్ధిరేటును పరిశీలించాను. ఆ రేట్లు ఈ విధంగా (పట్టిక) ఉన్నాయి.పట్టికలోని అంకెలను బట్టి మూడు నిర్ధారణలు చేయవచ్చు. మొదటిది: మొత్తంమీద చూసినప్పుడు ప్రభుత్వాల నియంత్రణలో దేశాల ఆర్థిక వ్యవస్థలు నడిచినప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు నయా ఉదారవాద కాలంలోని వృద్ధిరేటు కన్నా చాలా ఎక్కువగా ఉంది. "మార్కెట్టే సర్వ శక్తి సంపన్నం" అంటూ ఇప్పుడు జరుగుతున్న చర్చల్లో నయా ఉదారవాద కాలంలోనే జిడిపి వృద్ధిరేటు బాగా ఎక్కువగా ఉందన్న అభిప్రాయం కలుగుతుంది. ఈ అభిప్రాయం పూర్తిగా తప్పు. వాస్తవానికి నయా ఉదారవాద కాలంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు గణనీయంగా మందగించింది.రెండవది: ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థలు నడిచిన కాలానికి, నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన నాటికి మధ్య కొంత వ్యవధి ఉంది. ఈ కాలంలో వృద్ధిరేటు 5.4 శాతం నుండి 2.9 శాతానికి పడిపోయింది. 1967 నుండి ద్రవ్యోల్బణం వేగవంతం అయి 1973-74 వరకూ కొనసాగింది. దానిని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ వర్గం ప్రభుత్వ వ్యయాన్ని కుదిస్తూ, భారీ స్థాయిలో నిరుద్యోగాన్ని పెంచే వ్యూహాన్ని అనుసరించింది. ఈ వ్యూహం ఫలితంగా 1973 నుంచీ వృద్ధిరేటు మందగించింది. అప్పటి నుంచీ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద ప్రభుత్వాల నియంత్రణ ఉండే విధానం నిలిచిపోయింది. ఇలా వృద్ధిరేటు మందగించిపోవడం నయా ఉదారవాద విధానాలను ప్రవే శపెట్టడానికి కావలసిన భూమికను కల్పించింది. అప్పటికే పెరుగుతూ అంతకంతకూ అంతర్జాతీయ స్వభావాన్ని సంతరించుకుంటున్న ద్రవ్య పెట్టుబడి అంతకు ముందునుంచే నయా ఉదారవాద విధానాలకు మళ్ళాల్సిందేనంటూ ఒత్తిడి పెంచుతోంది. సరిగ్గా ఆ సమయానికే పాత విధానాల పర్యవసానంగా ముందు ద్రవ్యోల్బణం, తర్వాత వృద్ధిరేటు మందగించడం జరిగాయి. మూడవది: పైన ఇచ్చిన అంకెలను చూస్తే అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతర కాలంలో వృద్ధిరేటు మందగమనం కొనసాగుతూనే వుంది. హౌసింగ్ బుడగ బద్దలైపోవడంతో పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా సంక్షోభంలో పడింది. అప్పుడు ఆర్థిక వ్యవస్థను నిలబెట్టడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున జోక్యం చేసుకుంది (ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వాల జోక్యం ఉండరాదనే నయా ఉదారవాదం బండారం దీనితో బైటపడింది). కాని వాస్తవ ఆర్థిక వ్యవస్థకు దాని నుంచి ఎటువంటి ప్రేరణా లభించలేదు. వృద్ధిరేటును పెంచడానికి ప్రభుత్వాల వ్యయం పెరగడం గాని, హౌసింగ్ బుడగ వంటి మరేవైనా బుడగలు ఏర్పడి తాత్కాలికంగా వృద్ధిరేటు వేగాన్ని పెంచడానికి దోహదం చేయడం వంటివి కాని జరగలేదు. మనం 2018 సంవత్సరాన్ని ఆఖరి గరిష్ట వృద్ధి సంవత్సరంగా తీసుకున్నాం. ఆ తర్వాత చూస్తే వృద్ధిరేటు మరీ అన్యాయంగా పడిపోయింది. 2018 నుంచి 2022 మధ్య వృద్ధిరేటు సాలుకు 2.1 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ జనాభా వృద్ధిరేటు సుమారు 1 శాతంగా ఉంది (మన దేశ జనాభా లెక్కలు 2021లో సేకరించి వుండాల్సింది. కాని ఇంతవరకూ ఆ పని ప్రారంభం కానేలేదు.). దీనిని పరిగణనలోకి తీసుకుంటే ప్రపంచ తలసరి ఆదాయం ఒక శాతం చొప్పున మాత్రమే పెరుగుతున్నట్టు భావించాలి. ఐతే, ప్రపంచంలో ఆదాయాల మధ్య అసమానతలు బాగా పెరుగుతున్నాయి. దానిని బట్టి ప్రపంచ జనాభాలో అత్యధిక మెజారిటీ ఆదాయాలలో పెరుగుదల లేకుండా స్తంభించిపోవడం కాని తరిగిపోవడం కాని జరుగుతోంది. దీనిని వివరించడానికి దిగువ విషయాన్ని ఉదహరిస్తాను. ప్రపంచ ఆదాయం మొత్తంలో సగభాగం కన్నా ఎక్కువ జనాభాలోని అత్యంత సంపన్నులైన 10 శాతం ప్రజలు పొందుతున్నారు. వీరి ఆదాయాలు ఏటా కనీసం 2 శాతం చొప్పున పెరుగుతున్నాయనుకుంటే అప్పుడు తక్కిన 90 శాతం మంది ఆదాయాలూ ఏ పెరుగుదలా లేకుండా స్తంభించిపోయినట్టే కదా. అంటే నయా ఉదారవాదం చివరి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచ జనాభాలో అత్యధిక ప్రజానీకపు ఆదాయాలు పెరుగుదల లేకుండా స్తంభించిపోయేట్టు చేసిందని స్పష్టం అవుతోంది. ఇది పాత వలస పాలనా కాలాన్ని గుర్తుకు తెస్తోంది. అప్పుడు కూడా ప్రపంచంలోని అత్యధిక శాతం ప్రజల నిజ ఆదాయాలు పెరగకపోగా తరిగిపోయాయి. ఇలా వృద్ధిరేటు మందగించడం అనేది కొద్ది కాలంపాటు మాత్రమే ఉండే తాత్కాలిక సమస్య అని, త్వరలోనే దీనిని అధిగమిస్తామని అనుకోలేం. ఈ పరిస్థితి నయా ఉదారవాద విధానాల పర్యవసానమే. ఇప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వృద్ధిరేటు పెరగాలంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ పెరగాలి.

# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్




నమస్తే భరత్, మంచిర్యాల బ్యూరో:-జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, పాత్రికేయులతో వేర్వేరుగా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం ధాన్యాన్ని గుర్తించడంలో జాగ్రత్త వహించాలని, సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేసి 48 గం?ల లోగా సంబంధిత రైతు ఖాతాలో నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ శాతం, తాలు, తరుగు లేకుండా చూసుకోవాలని, నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వరి కోత సమయంలో పూర్తి కోత దశకు వచ్చిన తరువాత హార్వెస్టర్‌లో ఆర్.పి.ఎం. 18 నుండి 20తో కోత చేయాలని, కోత సమయంలో బ్లోయర్ పని చేస్తూ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట అంచనా దిగుబడి రావడం జరుగుతుందని, తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 19.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరుకోగా 14.50 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని, ఇందులో సన్నరకం 3.44 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, సన్నరకం ధాన్యం కొనుగోలు మరింత వేగవంతం చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన రైస్‌మిల్లులకు సామర్థ్యానికి అనుగుణంగా అందించడం జరుగుతుందని, నిర్ధేశిత లక్ష్యానికి అనుగుణంగా రైస్‌మిల్లులు పని చేయాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహించిన మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సి.ఎం.ఆర్. ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని, నిర్ధేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్‌మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైస్‌మిల్లులలో ధాన్యం నిల్వ చేసే అవకాశం లేనప్పుడు ఇంటర్మీడియట్ గోదాములను వినియోగించుకోవాలని, పౌర సరఫరాల శాఖ అధికారులు సంబంధిత శాఖల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైస్‌మిల్లులలో ఎ-2, బి రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వెదర్ ఫోర్‌కాస్ట్ అప్లికేషన్ ద్వారా వాతావరణ సమాచారాన్ని రైతులకు అందించి అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. సరిహద్దులలో చెక్‌పోస్టుల వద్ద ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటి వరకు 303 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, 3.29 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 3 వేల 550 మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు చేరుకుందని, 1 వేయి 241 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వరి కోతలో హార్వెస్టర్లు నిబంధనల ప్రకారం పని చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్‌మిల్లర్లు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణకై పటిష్టమైన చర్యలు

**- కరకగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని బట్టుపల్లి, కరకగూడెం పాఠశాలలో...**

**- మత్తు పదార్థాల నివారణపై పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం**




నమస్తే భారత్, పినపాక,:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు కరకగూడెం ఎస్సై రాజేందర్ మండల వ్యాప్తంగా పరిధిలోని పాఠశాలలు విద్యార్థిని,విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. .చాలామంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాధాలకు గురవ్వడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం చేస్తున్నారని, అలాంటివారిలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా యువత భవిష్యత్తు నాశనం కాకూడదనే సదుద్వేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పాఠశాలలు చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మండలంలోని అన్ని స్కూళ్లు, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా,వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై రాజేందర్, రైటర్ దుర్గారావు, శివ పోలీస్ సిబ్బంది. ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కులం భరోసా ఆర్థిక సాయం



నమస్తే భారత్ :-ఖమ్మం నవంబర్ 19 న స్వర్గస్తులైన, క్రీ" శే" చిన్నపంగు భారతమ్మ , ,కుమారులు, బాబు , రవి , కుటుంబాలను,ఓదార్చి పమ్మి గ్రామ లో బైండ్ల కులస్తులు, కులం భరోసా ఆర్థిక సాయం, కుల పెద్దమనిషి, చిన్నపంగుకుటుంబరావు ఆధర్వంలో,కులం సభ్యుడు, 5000/ రూపాయలు క్రీ"శే, భారతమ్మ గారి, భర్త వెంకయ్య చేతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, చిన్నపంగు సతీష్, శివయ్య, వీరస్వామి,ప్రసాద్ ( కిరాణం )చిన్నపంగు శ్రీను, పెద్ద వీరాస్వామి, శ్రీను వెంకట్,నాగరాజు,కుంభజడ వెంకట్ నర్సయ్య,వెంకట నారాయణ,ఉపేంద్ర, చిన్న ఉపాలయ్య,నాగళ్ల పిచ్చయ్య, మస్తాన్, క్రాంతి, చిన్నపంగు రంజిత్, రజిని, లక్ష్మయ్య , సైదులు, చిన్న వీరాస్వామి, కిషోర్, పాపయ్య, వీరబాబు, అయోధ్య, ,ఖమ్మం శ్రీను, కృష్ణ, చింతల లక్ష్మయ్య, ప్రభాకర్ చిన్నపంగు మరియు ,బంధువులు, తదితరులు, పాల్గొన్నారు

# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

## నూతన టెండర్లను పిలవడంలో అధికారులు నిర్లక్ష్యం



నమస్తే భారత్, మందమర్రి:-సింగరేణి ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ గడువు ముగిసి నెల కావస్తున్న కొత్త టెండర్ పిలవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో విధులు లేక కార్మికులు ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు సింగరేణి ఆస్తులను కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్న, వారి టెండర్లను పిలవడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. దీనినే నమ్ముకొని 48 మంది కార్మికులు, వారి కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. అక్టోబర్ 27న టెండర్ ముగిసిన ఇప్పటివరకు కొత్త టెండర్ పై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో కార్మికుల భయాందోళనలు గురవుతున్నారన్నారు. సింగరేణి అధికారులు ఇప్పటికైనా స్పందించి, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల టెండర్ పిలిచి, కార్మికులందరిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు వికాస్, సంపత్, శ్రీధర్, మల్లేష్, రమేష్, గోపాల్, దినేష్, శ్రీనివాస్, మహేష్, బిక్షపతి, శంకర్, కే శ్రీనివాస్, కృష్ణ కాంత్, తిరుపతి లు పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు...





నమస్తే భారత్, పినపాక,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం బయ్యారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, పినపాక మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, నియోజకవర్గ నాయకులు కోర్స ఆనంద్, మండల నాయకులు బిజ్జ రామనాథం, బరపటి వెంకన్న, పొనుగంటి మల్లయ్య, గీదర సాయి, సంపత్, కోడిరెక్కల సాయి కుమార్, యాలం చిన్న బుజ్జి బాబు, గాంధర్ల రామనాథం, కన్నయ్య, జిమ్మిడి నవీన్, తదితరులు పాల్గొన్నారు

# బోగస్ హెల్త్ క్యాంపులను అరికట్టాలి

## సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న డిమాండ్ -మరిపెడ తహసిల్దార్ కు వినతి



నమస్తే భారత్ :-మరిపెడ :భవన నిర్మాణం కార్మికుల పొట్టలు కొట్టడానికి వాళ్ల నిధులు కాజేయటానికి హెల్త్ క్యాంపు ల పేరుతో వస్తున్న బోగస్ హెల్త్ సర్వీస్ సెంటర్లను నివారించాలని సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ కార్మికుల కష్టార్జితని సేస్సుల పేరుతో ప్రభుత్వం పన్ను వసూలు చేసిందని, కార్మిక హెల్పర్ బోర్డు నుండి నిధులను దుర్వినియోగం చేస్తూ కార్మికుల పొట్టలు కొడుతుందన్నారు. అంతేగాక కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తుందని ఆరోపించారు. అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతీ కార్మికునికి 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వడ్డీ లేని రుణాలు బ్యాంకుల ద్వారా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ సిఐటియు యూనియన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సిఐటియు నాయకులు నందిపాటి వెంకన్న, మండల నాయకులు జినక సైదులు, కామెండ్ల వెంకన్న, బల్లెం పాపయ్య, మహేశ్వరి, రమణ, ఉప్పలమ్మ, తదితరులు పాల్గొన్నారు

# వారాంతపు సంతకు ఆర్టీసీ వారు సహకరించాలి



నమస్తే భారత్, బూర్గంపాడు, బూర్గంపహడ్ మండలం కేంద్రంలో ప్రతి బధవారం జరిగే వారాంతపు సంత వాహన దారులకు గ్రామ ప్రజలకు ప్రాణ సంకటముగా మారినదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..మునుపు ఈ సంతను టి స్ ఆర్ టి సి బుస్స్ స్టాండ్ లో నిర్వహించుట వలన ఆటంకాలు లేకుండా కొనుగోళ్ళు జరిగేవి కాని టి యస్ ఆర్ టి సి వారు బస్టాండ్ కు ఇరువైపుల కంచె వేసినారు. బుస్సులు ఆగవు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ప్రాంతంలో సంత నడుపుటకు సహకరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శరణం అయ్యప్ప, స్వామి శరణమయ్యప్ప

## అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ మహాపుణ్యం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



నమస్తే భారత్,షాద్ నగర్ నవంబర్20:రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ని చౌడమ్మ గుట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో అయ్యప్ప స్వామలుకు మొదటి రోజు బిక్ష కార్యక్రమం. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం తో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, గూనెల్లి రమేష్, విల్సన్ టైలర్ బాల్ రెడ్డి, అశోక్ గౌడ్ రవీందర్ గౌడ్, రమేష్, పోలే రాజేశ్వర్, నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, కట్ట వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, కొమ్ము కృష్ణ, కృష్ణ రెడ్డి, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో వంద మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్



నమస్తే భారత్,,20/11/2024: నారాయణపేట జిల్లా మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 100 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు మండల పరిధిలోజిల్లా పరిషత్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనము తిన్న విద్యార్థులు కొద్దిసేపటి క్రితమే అస్వస్థకు గురై వాంతులు చేసుకున్నట్లు తల్లిదండ్రులకు తెలిపారు విద్యార్థులు స్పృహ లేకుండా పడిపోవడంతో వారిని ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు

## శాంతి భద్రతకు స్థానికులు సహకరించాలి

### తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్



తొర్రూరు నమస్తే భరత్ :శాంతి భద్రతకు స్థానికులు సహకరించాలని తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్ కోరారు. ఆల్ ఇండియా బేడ బుడగ జంగం ప్రధాన కార్యదర్శి,దళిత రత్న అవార్డు గ్రహీత తూర్పాటి పాండు ఆధ్వర్యం లో బేడ బుడగ జంగాల సంఘం నాయకులు బుధవారం డిఎస్పి కృష్ణ కిషోర్ ను స్థానిక డిఎస్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ శాంతి భద్రతకు స్థానికులు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. తొర్రూరు ను నేర రహిత డివిజన్‌గా తీర్చి తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం నాయకులు పస్తం హుస్సేన్, కె. గురువయ్య, కొండపల్లి శేషాద్రి, చిల్లా గురువయ్య,గంధం వెంకటేశ్వర్లు, కిన్నెర వెంకన్న,కె. లక్ష్మీనరసింహ,కె. పెద్దబాబు,ఆర్. రమణ,ఆర్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాతరెడ్డిపాలెంలో పశు వైద్య శిబిరం



నమస్తే భారత్, పినపాక:మండల పరిధిలోని పాతరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం డాక్టర్ వాసంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. పశువుల గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్యురాలు ఉజ్వల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర లు లక్ష్మణరావు, రామ్మోహన్, గోపాలకృష్ణ, సుమన్ ప్రతాప్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం జిల్లా తాడపత్రి మండలంలో నాటసారా స్వాధీనం



నమస్తే భరత్,,కళ్యాణదుర్గం :అనంతపురం జిల్లా తాడిపత్రి మండలంలో నాటు సారాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ గడ్డం నాయుడు తెలిపారు. తాడపత్రి మండల పరిధిలోని సజ్జలదిన్నె నుండి ఆలూరు రహదారిపై బైపాస్ వంతెన వద్ద ఎక్సైజ్ సీఐ గడ్డం నాయుడు తనిఖీలు నిర్వహించగా వీరన్న అనే వ్యక్తి నుంచి 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ గడ్డం నాయుడు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎక్సైజ్ చేయ గడ్డం నాయుడుసూచించారు.

## నిత్యం ఉరుకుల, పరుగుల జీవన ప్రయాణం

నమస్తే భారత్,షాద్ నగర్ నవంబర్20:జీవన ప్రయాణంలో మానసిక ఒత్తిడి మానసిక ఒత్తిడి తట్టుకోవాలంటే శారీరక వ్యాయామం వ్యాయామం ద్వారా మానసిక-శారీరక బలం శారీరక బలానికి30 నిమిషాల ప్రాక్టీస్ న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ )కాస్త ఇంకో "30 నిమిషాలు" సమయాన్ని కేటాయించ గలిగి "మార్షల్ ఆర్ట్స్" ప్రాక్టీస్ చేయగలిగితే, నీ బాడీ ఫిజిక్ గా, నిత్య చురుకుతనాన్ని పొందవచ్చు. దీనికి తోడు నీవు తీసుకునే ఆహారపు అలవాట్లు బాగుంటే నిత్యం యవ్వనస్థుడిగా చురుకుగా పని చేస్తూ ఆనందాన్ని పొందవచ్చు. నీ ఆరోగ్యం నీ చేతుల్లోనే!ఒక గంట సమయం కోట్ల విలువైన జీవితం బద్ధకంగా ఉంటే వచ్చేది అనారోగ్యమే సాధన చేస్తే వచ్చేది మంచి ఆరోగ్యం



# హనుమన్న సేవలో మాజీ ఎమ్మెల్యే అంజన్న

### భక్తి అలవడితే భయం తొలగిపోతుంది.భయం లేకుంటే ఏ కార్యాన్నైనా జయించవచ్చు

### శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నమస్తే భారత్,షాద్ నగర్ నవంబర్20:ఉరుకుల పరుగుల జీవన విధానంలో శారీరకంగా మానసికంగా మానవులు బలహీన పడుతున్నారని, దేవాలయాల పునర్నిర్మాణము, మరియు నూతన నిర్మాణాల వల్ల సమాజంలో భక్తి భావం పెరిగి, భక్తి పెరగడం వల్ల మనిషి లోపల భయం దూరమై, మానసికంగా శారీరకంగా బలమై అనుకున్న కార్యక్రమాలను జయించవచ్చని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూక్ నగర్ లో నూతనంగా పునర్నిర్మాణము చేపట్టబడిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయానికి పూజా కార్యక్రమాలలో పాల్గొనడానికి వెళ్లగా అక్కడ దేవాలయ కమిటీ వారు సాదరంగా ఆహ్వానించి, ఆయనను సన్మానించగా ప్రత్యేక పూజల్లో పాల్గొని భగవంతునిపై తనకున్న అపరిమితమైన భక్తి భావాన్ని చాటుకున్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందంటూ, ప్రతి వ్యక్తి భగవంతునిపై నమ్మకం ఉంచి, అచంచలమైన భక్తి విశ్వాసాలతో సాధన చేసి సమాజంలో పుణ్యాత్ములుగా వెలుగొందాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. ఎన్నో కష్ట నష్టాలకోర్చి, అందరూ ఒక్కతాటిపైకి వచ్చి దేవాలయ పునర్ నిర్మాణానికి పూనుకున్న ప్రతి ఒక్కరిని ఆయన అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి భావనను పెంచుకుంటే దేవునిపై



నమ్మకం పెరిగి ప్రతి ఒక్కరిలో భక్తి భావం పరిడవిల్లుతుందని ఆయన అన్నారు అనంతరం అక్కడ దేవాలయంలో అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వాములకు బిక్షను వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్, పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, చీపిరి రవి యాదవ్, గంధం ఆనంద్, స్థానిక నేత పిల్లి శేఖర్, చెరుకు శివతో పాటు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఉండేది ప్రగతి సేవా సమితి

### ప్రగతి సేవా సమితి వ్యస్థాపకులుగద్దల జాన్

నమస్తే భారత్ :-మరిపెడ:-నియోజకవర్గం (డోర్నకల్ ) :-జిల్లా మహబూబాబాద్ పేదలకు అండగా ఉండేది ప్రగతి సేవా సమితి అని ప్రగతి సేవాసమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని ప్రగతి సేవాసమితి మండల కార్యాలయంలో మహిళలకు, రైతులకు పొదుపు సంఘాల ఏర్పాటు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్దల జాన్ పాల్గొని తను మాట్లాడుతూ గత 1995సంవత్సరంలో 30మంది మహిళ సభ్యులతో పొదుపు సంఘాలుగా ఏర్పడిందని తెలిపారు తర్వాత అంచలంచెలుగా ఎదిగి 30 కో ఆపరేటివ్ సొసైటీలతో సంఘం బలపడిందని అన్నారు. సొసైటీ లీడర్లు, సభ్యుల సహకారంతో ఎనమిది బ్యాంక్ లనుండి కోట్లాది రూపాయల ఋణ సహాయం అందిందని అన్నారు. దీనితో పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు అర్థిక అభివృద్ధి చెందడానికి ప్రగతి సేవాసమితి చేసిన సేవలు దోహద పడ్డాయని అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఇంట్లో ఉన్నసభ్యులందరు వయసు, లింగ బేధం లేకుండా మహిళలు, రైతులు, కార్మికులు, కూలీలు తదితర రంగల్లో ఉన్నవారందరూ పొదుపు చేసుకొని సంఘాలుగా ఏర్పడి ధీమాగా ఉండాలని సుశించారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవాసమితి మరిపెడ మడల కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు , నెల్లికుదురు మండల కో ఆర్డినేటర్ చేడుపాక



వెంకన్న, చిన్నగూడూరు మండల కో ఆర్డినేటర్ ఆలేటి వంశీ,అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక సువార్త, మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ జిన్న లచ్చయ్య,తానంచర్ల కో ఆర్డినేటర్ సీత వీరభద్రం, రాంపురం కో ఆర్డినేటర్ బందు పరశురాములు, గాలివారిగూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, గిరిపురం కో ఆర్డినేటర్ పెద్దబోయిన కుమారస్వామి , అమృతండా కో ఆర్డినేటర్ ఏడెల్లి సునీత, వీరారం కో ఆర్డినేటర్ మామిడాల వెంకన్న, విస్సంపల్లి కో ఆర్డినేటర్ శాగంటి చైతన్య, జయ్యారం కో ఆర్డినేటర్ బర్పటి రాధ, కందికొండ కో ఆర్డినేటర్ కొర్నీ జ్యోతి, మోదుగులగూడెం కో ఆర్డినేటర్ కందిపాటి కరుణాకర్, ఎడ్జర్ల కో ఆర్డినేటర్ గోపి రమేష్, మల్లెపంగు విజయ్, మదనతుర్తి కో ఆర్డినేటర్ ఎల్ సుమలత,నార్శింహులపేట కో ఆర్డినేటర్ కొమిరే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక వెల్లి విరుస్తుంది

### ఆధ్యాత్మికంలో భక్తి పరిడవిల్లుతుంది

### -భక్తితో మానసిక ప్రశాంతత పెరిగి, సుఖమయమైన జీవితం కలుగుతుంది

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్:నమస్తే భారత్,షాద్ నగర్ నవంబర్20:బుధవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్ నగర్ 10 వార్డులో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి, వినాయక స్వామి నవగ్రహ సహిత జీవ ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి లతో కలసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రావణి, జ్యమూద్ ఖాన్, అగ్గనూర్ విశ్వం,శివ శంకర్ గౌడ్, బాబర్ అలీ ఖాన్,అగ్గనూర్ బస్వం, ఇబ్రహీం, మురళీమోహన్, కట్ట వెంకటేష్ గౌడ్, కృష్ణ రెడ్డి, తపాకుల శేఖర్, సుదర్శన్, ముబారక్



అలీ ఖాన్, సందీప్ గౌడ్, గందం ఆనంద్, వీరేశం, మహేష్, సాయి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి హాజరైనవాకిటి శ్రీహరి



నమస్తే భరత్, 20/11/2024/ నారాయణపేట జిల్లానర్వ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి హాజరైన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా. వాకిటి శ్రీహరి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలకు ప్రాధాన్యతను అందించేందుకు మన ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు మరియు అదేవిధంగా రాబోవు రోజుల్లో ప్రభుత్వం అందించబోయేఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళలకు ముఖ్యంగా ప్రాధాన్యతను ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం ఎంపిడిఓ గారి కార్యాలయంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సిద్ధార్థ రెడ్డి , మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ , జగన్ మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్ గారు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



నస్పూర్ : షెడ్యూల్డు తెగల ప్రాంతాల అభివృద్ధిపై ప్ర త్యేక దృష్టి పెడుతామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కలెక్టరేట్‌లో జడ్పీ సీఈవో గణపతి, డీపీవో వెంకటేశ్వర్‌రావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి గంగారం తో కలిసి ఎంపీడీవో, పంచాయతీ అధికారులు, జిల్లా సంక్షేమశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని షెడ్యూల్డు తెగల ప్రాంతాల్లో నిర్వహించే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రతిపాదనలు రూపొందించి నివేదికలందించాలని ఆదేశించారు. పల్లెల్లోని విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నా. దెబ్బతిన్న అంతర్గత రహదారులు, వంతెనల మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. షెడ్యూల్డు తెగల ప్రాంతాల్లో పాడైపోయిన ఇండ్లను గుర్తించాలన్నారు. ఆయా గ్రామాల్లో తాగునీటి సమస్యపై నివేదికలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడీఈ బాలకృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిషారానికి కృషి

ఆసిఫాబాద్ : పట్టభద్రుల సమస్యల పరిషారానికి కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ .నరేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో పట్టభద్రులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనును గెలిపించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని, తన జీతాన్ని పేద విద్యార్థులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ఖర్చుపెడుతానన్నారు. పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం నవంబర్ 1 నుంచి ఉచితంగా యాప్ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. గెస్ట్, కాంట్రాక్ట్, రెగ్యులర్ అధ్యాపకుల సమస్యల పరిషారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, పట్ట భద్రులు తదితరులు ఉన్నారు.

## నిత్యావసరాల ధరలు తగ్గించాలి:సీపీఐ




బెల్లంపల్లి,:రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలు తగ్గించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి తదితర నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే నిత్యావసర ధరలు తగ్గిస్తామని ప్రకటించిన మోదీ ఇప్పుడు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, పూర్ణిమ, లక్ష్మీనారాయణ, ఉపేందర్, చంద్రమాణిక్యం, బాపు, అమృత,సోని, ఐలయ్య, రాంచందర్, రాజం, తిలక్, శ్రీను, ప్రశాంత్, తిరుపతి, మారాలు,వెంకటస్వామి, రాజమౌళి, పాల్గొన్నారు.

## పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి



జన్నారం,: రాష్ట్ర ప్రభుత్వం పాత పింఛన్ విధానం వెంటనే అమలు చేయాలని సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముక కమలాకర్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్నఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ స్థానంలో పాత పింఛన్ పునరుద్ధరణ ప్రకటనకు అనుకూలంగా జీవోను జారీ చేయాలని పేర్కొన్నారు.
ఇప్పటికే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, జార?ండ్, హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ రాష్ట్రాల్లో పాత పింఛన్ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ కానుకగా పాత పింఛన్‌వర్తింపజేస్తూ జీవో జారీ చేయాలని కోరారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకుఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. నాయకులు ప్రకాష్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో వేగం.. భద్రాద్రిలో మందగమనం



కొత్తగూడెం:కొత్తగూడెం కలెక్టరేట్: ప్లాట్లు, లేఅవుట్ అనుమతి లేని స్థలాలను క్రమబద్ధీకరించేందుకు భారాస ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం అవకాశం కల్పించింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. క్రమబద్ధీకరణ చేపట్టే క్రమంలో తలెత్తిన వివిధ సమస్యల వల్ల ప్రక్రియ నిలిచిపోయిన విషయం విదితమే. గతేడాది అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఎల్ఆర్ఎస్ అంశాన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది. అక్రమాలకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను మూడు నెలల్లో పూర్తిచేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ ఏడాది ఆగస్టులో కలెక్టర్లను ఆదేశించారు. అధికారులు పరిశీలన ప్రక్రియలో నిమగ్నమైనా ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించటం లేదు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ఖమ్మం జిల్లాలో జోరందుకోగా.. భద్రాద్రి జిల్లాలో మందగమనంగా సాగుతోంది. ఖమ్మం కార్పొరేషన్, మున్సిపాలిటీలు, సుడా, గ్రామపంచాయతీల వారీగా మొత్తం 98,270 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రస్తుతం సుమారు 7,500 దరఖాస్తులు మాత్రమే అధికారుల పరిశీలనలో ఉన్నాయి. భద్రాద్రి జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు పురపాలికల పరిధిలో 9,461 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 3,328 దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. 419 దరఖాస్తులకు అనుమతులివ్వగా 331 దరఖాస్తులను తిరస్కరించారు. 6,133 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చిన వాటిలో 8,779 దరఖాస్తులు పాల్వంచ పురపాలికకు చెందినవి కావటమే గమనార్హం. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పురపాలిక, నీటిపారుదల, రెవెన్యూ శాఖల సమన్వయంతో సాగుతోంది. ధికారులు పరిశీలన ప్రక్రియలో నిమగ్నమైనా ఆశించిన
స్థాయిలో పురోగతి కనిపించటం లేదు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ ఖమ్మం జిల్లాలో జోరందుకోగా.. భద్రాద్రి జిల్లాలో మందగమనంగా సాగుతోంది. ఖమ్మం కార్పొరేషన్, మున్సిపాలిటీలు, సుడా, గ్రామపంచాయతీల వారీగా మొత్తం 98,270 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ప్రస్తుతం సుమారు 7,500 దరఖాస్తులు మాత్రమే అధికారుల పరిశీలనలో ఉన్నాయి. గతంలో మూడు శాఖలకు సంబంధించిన అధికారులు ఒక్కొక్కరు ఒక్కోసారి పరిశీలనకు వెళ్లేవారు. ప్రస్తుతం మూడు శాఖల అధికారుల ఒకేసారి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించింది. లేఅవుట్లు, ప్లాట్లు శిఖం భూమిలో లేనట్లు నీటిపారుదలశాఖ అధికారులు ఇచ్చే ఎన్ఓసీ (నిరభ్యంతర ప్రతం) జారీలో జాప్యం జరుగుతోందని యంత్రాంగం చెబుతోంది. అందుకే దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల

# ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ బెట్టింగులు



చిత్తూరు:ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు కుటుంబాలను బలి తీసుకుంటున్నాయి. యువకులు ఆన్‌లైన్ బెట్టింగులను వ్యసనంగా మార్చుకుని అధిక వడ్డీలకు అప్పులు చేసి, ఆ ఊబిలో కూరుకుపోతున్నారు. కొడుకు చేసిన అప్పులు తీర్చలేక తాజాగా జీడీనెల్లూరు మండలంలో ఓ కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంది. బెట్టింగులకు బానిసగా మారిన ఆ యువకుడూ మరణించాడు. ఈ ఘటనతో జిల్లావాసులు, పోలీసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బెట్టింగుల కారణంగా ఆస్తులు అమ్ముకుని ఊరొదిలి వెళ్లిపోయిన ఘటనలు జిల్లాలో ఉన్నప్పటికీ.. ఇలా కుటుంబమంతా ఆత్మహత్య చేసుకోవడం ఇదే తొలిసారి. సెల్‌ఫోన్ ఓపెన్ చేస్తే చాలు.. 'వన్ ఎక్స్‌బెట్, మెగాపరి, మోస్ట్‌బెట్, పరిపేస, పరిమ్యాచ్, 10సీఆర్ఐసీ, మెల్‌బెట్, మేట్‌బెట్, 1ఎక్స్‌బెట్, బీసీ డాట్‌గేమ్, 22 బెట్స్, రాజా బెట్స్, స్టేక్ డాట్ కమ్, డఫ్ఫా బెట్' వంటి వందలాది అఫీషియల్, అన్‌అఫీషియల్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కనిపిస్తుంటాయి. యూట్యూబ్, సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో రూ.వంద పెడితే రూ.వెయ్యి ఇస్తామంటూ బెట్టింగ్ యాప్స్ యాడ్స్ దర్శన మిస్తున్నాయి. చేపకు గాలం వేసినట్లు కొత్త కస్టమర్లకు మొదట్లో రూ.వందకు రూ.రెండొందలు, రూ.వెయ్యికు రూ.రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లగా ఊబిలోకి లాగుతున్నారు. ప్రస్తుతం యువత పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలూ ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌లో మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువతకే పరిమితవ్వగా, ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, బ్యాంకర్లు.. ఇలా తేడా లేకుండా ప్రతిఒక్కరూ బెట్టింగులు ఆడుతున్నారు. అయితే ఈ బెట్టింగులు ఆడేవారిలో 99 శాతం మంది చేతులు కాల్చుకుని ఆర్థికంగా చితికిపోతున్నారు. జీడీనెల్లూరులో బీటెక్ మధ్యలో ఆపేసిన ఓ 23 ఏళ్ల యువకుడు ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడ్డాడు. పెద్దఎత్తున సంపాదించవచ్చని ఇంట్లో వాళ్లనూ మోసం చేశాడు. జీడీనెల్లూరులో తమకున్న సైట్లను అమ్మేసి సుమారు రూ.80 లక్షలు కొడుక్కి ఇచ్చారు. అలాగే మరో రూ.20లక్షలకుపైగా అప్పులు చేశారు. అప్పులు తీర్చే అవకాశం లేక గత శుక్రవారం కుటుంబమంతా ఆత్మహత్య చేసుకుంది. ఆ యువకుడితో పాటు ఒక్కొక్కరుగా తల్లిదండ్రులు, చెల్లి మరణించారు. ఇలాంటి ఘటన జరగడం జిల్లాలో ఇదే తొలిసారి. ఆత్మహత్య చేసుకోవడానికి పూర్తి కారణాలతోపాటు ఆ యువకుడు ఆన్‌లైన్ బెట్టింగ్ ఏ విధంగా ఆడారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఇంత జరిగినా పోలీసుల్ని ఎందుకు ఆశ్రయించలేదని కూడా విచారిస్తున్నారు. పెనుమూరు మండలంలో ఓ యువకుడు బెట్టింగులకు అలవాటు పడి రూ.లక్షల్లో పోగొట్టుకున్నాడు. అప్పుల పాలయ్యాడు. అప్పులిచ్చిన వాళ్లంతా తల్లిదండ్రుల వద్ద పంచాయితీ పెట్టడంతో చేసేదేమీలేక పొలం అమ్మి అప్పులు కట్టారు. అలాగే చిత్తూరు నగరంలో ఇటుక బట్టీల వ్యాపారి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగులకు పాల్పడి ఉన్నదంతా పోగొట్టుకుని రోడ్డున పడ్డాడు.

# రోగులకు రోడ్డుపైనే భోజనం పంపిణీ




అనంతపురం:ఆరోగ్యం బాగులేనివారికి సమయానుకూలంగా అల్పాహారం, భోజనం, మందులు అందిస్తే త్వరగా కోలుకునే పరిస్థితి ఉంటుంది. ఇందులో భాగంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్యసేవలు పొందేందుకు చేరిన రోగులకు ప్రభుత్వమే ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం, రాత్రి భోజన సౌకర్యాన్ని ఉచితంగా కల్పిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రక్రియను చేపట్టేందుకు గుత్తేదారును ఎంపిక చేసింది. కానీ, సదరు గుత్తేదారు రోగులకు పంపిణీ చేస్తున్న మెనూలో నాణ్యత అంత అంతమాత్రంగానే ఉంది. అలాగే రోగులకు వేళకు మెనూ అందజేయాల్సి ఉండగా ఇష్టం వచ్చినట్లు అమలు చేస్తున్నారు. టీబీ, చెస్ట్‌వార్డులో చికిత్స పొందుతున్న రోగులకు సంబంధించి వార్డు ఆవరణలోకి వెళ్లి భోజనం వడ్డించాలి. కానీ, వార్డు ఎదురుగా రోడ్డుపైనే తోపుడుబండి నిలిపి భోజనం పంపిణీ చేస్తున్నారు. రోగులకు బయటకు రాలేరు. అందువల్ల వారి సహాయకులు ప్లేట్లు, ప్లాస్టిక్ డబ్బాలు చేతపట్టుకుని రోడ్డుపైకి వచ్చి అన్నంతోపాటు కోడిగుడ్డు, కూరలు పెట్టించుకుని వెళుతున్నారు. అన్ని పదార్థాలను ఒకేసారి కంచంలో వడ్డిస్తుండటంతో ఇబ్బంది పడుతున్నారు. ఈవిషయంలో ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. వైద్యశాలలో రోజువారీ సుమారు 1,000 నుంచి 1,200 మంది వరకు ఇన్‌పేషెంట్ (ఐపీ)లుగా సేవలు పొందుతున్నారు. వీరందరికీ ఒక తోపుడు బండిపై ఐదుగురు సిబ్బందితో మెనూ అందిస్తున్నారు. గుత్తేదారు సరఫరా చేస్తున్న మెనూ కంటే ఆసుపత్రి బయట స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా పెడుతున్న భోజనం చాలా నాణ్యతగా ఉంటోందని రోగులు చెబుతున్నారు. నాసిరకంగా ఉంటున్నా వైద్యాధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మెనూ అమలుకు సంబంధించి రోజువారీ ఆర్ఎంవోలతోపాటు డైటీషియన్లు పరిశీలించాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఉదయం 7.30 నుంచి 8.30 గంటలవరకు అల్పాహారం, మధ్యాహ్నం 12 నుంచి 1గంట వరకు భోజనం,రాత్రి భోజనం సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు పంపిణీ చేయాలి. ఈ సమయాలకు అనుగుణంగా మెనూ పంపిణీ చేయడం లేదని రోగుల సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి అందించాల్సిన భోజనాన్ని ఆదివారం సాయంత్రం 5.10 గంటలకే సరఫరా ప్రారంభించడం గమనార్హం. గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా పట్టించుకోకపోవడంపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాన్ని సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా మెనూ అమలుకు సంబంధించి పర్యవేక్షణ పెంచుతామన్నారు. మెనూ నాసిరకంగా ఉంటే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. మెనూ అమలు ఆలస్యం కాకుండా చర్యలు చేపడతామని వివరించారు.

# మరుగుదొడ్ల స్థలాలూ వదలరు..



గుత్తి, : గుత్తిలో కొందరు స్వార్థపరులు రూ.కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారు. ఎక్కడ స్థలం కనిపించినా.. వదలడం లేదు. పురపాలిక రిజర్వుడు స్థలాలతోపాటు రెవెన్యూ ఖాళీ స్థలాలనూ యథేచ్ఛగా ఆక్రమించేస్తున్నారు. పాఠశాలలకు కేటాయించిన క్రీడా మైదానాలనూ వదలడం లేదు. శాశ్వత భవనాలు, ఇళ్లు నిర్మించి కొందరు అమ్ముకొంటుండగా మరికొందరు ఖాళీ స్థలాలకు రేటు కట్టి విక్రయిస్తున్నారు. తాజాగా మరుగుదొడ్లకు కేటాయించిన స్థలాలపై అక్రమార్కుల కన్నపడింది. రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులకు పట్టాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. స్కావెంజర్ల వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. సామూహిక మరుగుదొడ్లను మూసివేసింది. కొన్నిచోట్ల ఆ స్థలాల్లో సామాజిక టాయిలెట్లు నిర్మించారు. అనేక వార్డుల్లో స్థలాలు ఉన్నాయి. వాటిని పలువురు కబ్జా చేస్తున్నారు. రూ.కోట్లు విలువజేసే స్థలాలు కబ్జా అవుతున్నా ఇటు పురపాలిక అధికారులు, అటు రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. గుత్తిలోని చెర్లోపల్లి కాలనీలో రూ.50 లక్షలు విలువైన పదిసెంట్ల మరుగుదొడ్డి స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించాడు. రెవెన్యూ అధికారులు ముందు వెనుక ఆలోచించకుండా స్థలాన్ని పరిశీలించకుండానే ఆ వ్యక్తి పేరిట ఇంటి పట్టా మంజూరు చేశారు. అక్కడ సెంటు ధర రూ.5 లక్షలు ఉంది. అదేకాలనీకి వెళ్లేదారిలో పోలీసు క్వార్టర్ల సమీపంలో ఓ బావి ఉండేది. ఆ బావికి ఓ నాయకుడు ఇంటి పట్టా పొందాడు. బావిని పూడ్చి వేశాడు. ఆ స్థలం ఇప్పటికీ ఖాళీగానే ఉంది. స్థలం విలువ రూ.50 లక్షలు. పట్టాను పొందిన నాయకుడు మరణించడంతో స్థలాన్ని తమ కుటుంబీకులు అలాగే ఉంచారు. పురపాలిక పరిధిలోని చెట్నేపల్లిలో సుమారు పదిసెంట్ల స్థలంలో గతంలో మరుగుదొడ్డి ఉండగా దాన్ని కూల్చివేశారు. ఆ స్థలానికి ఓ మహిళకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారు.

ఇక్కడ సెంటు ధర రూ.4 లక్షలు ఉంది. రూ.40 లక్షలు విలువైన స్థలం అన్యులపాలైంది. పాతసీపీఐ కాలనీలో ఉన్న మరుగుదొడ్డి స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు యత్నించగా ప్రజలు అడ్డుకున్నారు. బండగేరిలో సామూహిక మరుగుదొడ్లను పురపాలిక అధికారులు నిర్మించారు. కోట, సీపీఐ, చెర్లోపల్లి, గాంధీనగర్, గుత్తిఆర్.ఎస్.లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉంది. వీటి నిర్మాణానికి ఏడాది కిందటే పురపాలిక కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై తహసీల్దారు ఓబులేశును వివరణ కోరగా మరుగుదొడ్ల స్థలాల పరిరక్షణ బాధ్యతను పురపాలిక అధికారులు తీసుకోవాల్సి ఉంది. తాము ఆక్రమణదారులకు నోటీసులు కూడా ఇవ్వలేమన్నారు.

# కబ్జా కోరల్లో వక్ఫ్ బోర్డు భూములు



గుత్తి, : వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం, రెవెన్యూ అధికారుల అలసత్వంతో గుత్తి పట్టణంతోపాటు గుంతకల్లు గ్రామీణంలో రూ.80 కోట్లు విలువైన వక్ఫ్ బోర్డు భూములు అన్యాక్రాంతమయ్యాయి. దీనిపై పలువురు ఆక్రమణదారులతో కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితి దారుణంగా తయారైంది. గుత్తిలోని సర్వే నంబర్ 601, 603-బీ, 410, 414, 604, 603-ఏలలోని రూ.కోట్లు విలువైన స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. భూములు, స్థలాలను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడుతూ ఆక్రమణదారులకు వక్ఫ్ బోర్డు ఆస్తులపై చట్టబద్ధత కల్పిస్తున్నారు. ఏకంగా పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేశారు.

గుత్తి పట్టణంలోని నిజామీ షాదీఖానా వద్ద కొందరు స్థలాలను లీజుకు తీసుకుని శాశ్వత కట్టడాలు నిర్మించారు. రాజకీయ అండదండలున్న వారుస్థలాలను ఆక్రమిస్తున్నారు. పాతహైవేకు ఇరువైపులా ఉన్న సుమారు 10 ఎకరాల స్థలాన్ని కబ్జాచేశారు. కొందరు భవంతులు నిర్మించుకున్నారు. మరికొందరు దుకాణ సముయాన్ని నిర్మించుకుని అద్దెలు తీసుకుంటున్నారు. ఓవ్యక్తికి రెవెన్యూ అధికారులు ఇంటి పట్టా ఇచ్చారు. వక్ఫ్ బోర్డు స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చి డబ్బులు వెనకేసుకున్నారని చర్చ జరుగుతోంది. బీసీ కాలనీలోని ఐదెకరాల భూమిలో కొందరు ప్లాట్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈవిషయం తెలిసినా వక్ఫ్‌బోర్డు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. గుంతకల్లు మండలంలోని నక్కన దొడ్డి నరసాపురంలోని సర్వేనంబర్ 729లో 19,40 ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. రూ.30 కోట్లు విలువైన భూమిని ఆరుగురు ఆక్రమించారు. ఎంచక్కా బోరుబావులు తవ్వుకుని తోటలు సాగు చేస్తున్నారు. పాతహైవేకు ఇరువైపులా ఉన్న సుమారు 10 ఎకరాల స్థలాన్ని కబ్జా చేశారు. కొందరు భవంతులు నిర్మించుకున్నారు. మరికొందరు దుకాణ సముయాన్ని నిర్మించుకుని అద్దెలు తీసుకుంటున్నారు. ఓవ్యక్తికి రెవెన్యూ అధికారులు ఇంటి పట్టా ఇచ్చారు. వక్ఫ్ బోర్డు స్థలానికి రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చి డబ్బులు వెనకేసుకున్నారని చర్చ జరుగుతోంది. బీసీ కాలనీలోని ఐదెకరాల భూమిలో కొందరు ప్లాట్లు వేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఐదేళ్ల కిందట రెవెన్యూ అధికారులు లోపాయికారిగా ఆరుగురికి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేశారు. రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. గుత్తి మండలంలోని టి.కొత్తపల్లిలో సర్వేనంబర్ 89లో 20.60 ఎకరాల వక్ఫ్ భూమి ఉంది. ఇందులో ఆరు ఎకరాలు ఆక్రమించారు. కొందరు ఇళ్లను నిర్మిస్తున్నారు. మరికొందరు పంటలు సాగు చేస్తున్నారు. ఇక్కడ ఎకరా రూ.30లక్షలు ధర ఉంది. అధికారుల పర్యవేక్షణలోపం వల్ల రూ.18 కోట్ల భూమి అన్యాక్రాంతం అయింది. వక్ఫ్ బోర్డు అధికారులు మసీదులు, దర్గాల ఆస్తులు ఎక్కడెక్కడున్నాయో చూడటంలేదు. సహకారం కోరితే ఆక్రమణలు తొలగిస్తాం

# హంద్రీనీవాకు మహర్దశ



అనంతపురం : విస్తరించనున్న తొలి దశ ప్రధాన కాలువ ఉమ్మడి అనంత జిల్లా వరప్రదాయినిగా భావించే హంద్రీనీవా ప్రాజెక్టుకు మళ్లీ మంచిరోజులు రానున్నాయి. కర్షకుల మోములో చిరునవ్వు చిందేలా తెదేపా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం నుంచి తక్కువ రోజుల్లోనే ఎక్కువ నీటిని పొందేలా ప్రధాన కాలువ విస్తరణ, లైనింగ్ పనులు చేసేందుకు శ్రీకారం చుట్టనుంది. ఈనెల 2న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ సారథ్యంలో కీలక సమీక్ష జరిగింది. ప్రస్తుత నీటి సీజన్ దాటగానే నిర్దేశిత పనులు మొదలు పెట్టడానికి దృష్టి సారించాలంటూ మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. అంచనాల తయారీతోపాటు పరిపాలన, సాంకేతిక ఆమోదం.. తదితర ప్రక్రియను పూర్తి చేసేందుకు కసరత్తు మొదలైంది. హంద్రీనీవా ప్రధాన కాలువ ఉమ్మడి కర్నూలు జిల్లా మాల్యాల నుంచి మొదలై... 143 కి.మీ. వద్ద అనంత జిల్లా సరిహద్దుకు చేరుతుంది. 216 కి.మీ.వద్ద జీడిపల్లి జలాశయం వరకుతొలి దశ కాలువ ముగుస్తుంది. మన జిల్లాలో తొలి దశ ప్రధాన కాలువ పొడువు 73 కి.మీ. మొత్తం 3850 క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం ఉన్నా... ప్రస్తుతం 2200 క్యూసెక్కులే ఎత్తిపోస్తున్నారు. జిల్లా సరిహద్దుకు వచ్చే సరికి కేవలం 1330 క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి. జీడిపల్లికి వెయ్యి క్యూసెక్కులు దాటడం లేదు. ప్రస్తుతం కాలువ వెడల్పు 10మీటర్లు.. దీన్ని 19 మీటర్లకు విస్తరించనున్నారు. దీంతో నిర్దేశిత 3850 క్యూసెక్కులప్రవాహం కొనసాగే అవకాశం ఉంటుంది. జీడిపల్లి నుంచి రెండో దశ ప్రధాన కాలువ మొదలవుతుంది. 216 కి.మీ. నుంచి 565 కి.మీ. దాకా ఉంది. అనంత, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో రెండో దశ కాలువ పొడువు 274 కి.మీ. ఉంటుంది. సామర్థ్యం 2550 క్యూసెక్కుల ప్రవాహం ఉన్నా.. 1200 క్యూసెక్కులు వెళ్లడం గగనం అవుతోంది. ఇపుడు 921 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. రెండో దశలో సిమెంట్ లైనింగ్ పనులు చేపట్టాలని నిర్ణయించారు. పూర్తయితే నిర్దేశిత 2550 క్యూసెక్కుల ప్రవాహం సులువుగా సాగుతుంది. పుంగనూరు, మడకశిర ఉప కాలువల పరిధిలోని చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వవచ్చు. ఈఏడాది ఆగస్టు ఒకటో తేదీన నీటి ఎత్తిపోతకు శ్రీకారం చుట్టారు. 65 రోజుల్లో 7.486 టీఎంసీలే ఎత్తిపోశారు. 6.668 టీఎంసీలే జిల్లా సరిహద్దుకు చేరాయి.రోజూ 3వేల క్యూసెక్కులకు తగ్గకుండా ప్రవాహం కొనసాగి ఉంటే రెట్టింపు స్థాయిలో జలాలు జిల్లాకు చేరేవి.

హంద్రీనీవా పరిధిలోని ఉమ్మడి కర్నూలు, అనంత, చిత్తూరు, కడప జిల్లాల పరిధిలో 6.02లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ఒక్క ఉమ్మడి అనంత జిల్లా పరిధిలోనే 3.45లక్షల ఎకరాలు ఉంది. కరవు సీమను సస్యశ్యామలం చేస్తామని స్వయంగా అప్పటి సీఎం జగన్ మాయమాటలతో దగా చేశారు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తామంటూ 2019, అక్టోబరు 10న అనంతపురం కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన 'కంటి వెలుగు' ప్రారంభోత్సవంలో ఆర్భాటంగా ప్రకటించారు. కనీసం పైసా ఇవ్వలేదు.. గంప మట్టి ఎత్తలేదు.

# పురపాలికలు.. దప్పిక పాట్లు



తాడిపత్రి,: గుత్తి, తాడిపత్రి పురపాలికల్లో తాగునీటి సమస్యతో ప్రజలు అవస్థ పడుతున్నారు. ఐదేళ్లపాటు అధికారాన్ని వెలగబెట్టిన వైకాపా ప్రభుత్వం ప్రజల గొంతులను తడపలేకపోయింది. నీటి వనరులను సమీకరించుకోలేకపోయింది. అదనంగా నీటి వనరులను ఏర్పాటు చేయలేకపోయారు. పురపాలిక అధికారులు కూడా ఏమాత్రం శ్రద్ధ తీసుకోలేకపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. గుత్తిలో 20 రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతోంది. తాడిపత్రిలో రెండురోజులకోసారి కుళాయిలకు సరఫరా చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా ఉన్న రెండు పట్టణాల్లో తాగునీటి సమస్య జఠిలంగా మారింది. ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్ల వద్ద నీటిని కొనాల్సి వస్తోంది. ట్యాంకర్‌కు రూ.400 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. గుత్తి పురపాలికలోని చెట్నేపల్లి, సూరశింగనపల్లి, గుత్తి, గుత్తిఆర్.ఎస్.లలో 55 వేల జనాభా ఉంది. రోజూ ఒక మనిషికి పురపాలిక అధికారులు 70 లీటర్ల తాగునీరు అందించాల్సి ఉంది. పామిడి సమీపాన పెన్నాలో ఏర్పాటు చేసిన వైటీ చెరువు, సత్యసాయినీటి పథకాలే తాగునీటి అవసరాలకు ఆధారం. ఈరెండు పథకాల నుంచి తగినంత నీరు రావడం లేదు. వైటీచెరువు పథకం నుంచి రోజూ 15 లక్షల లీటర్ల నీరు రావాల్సి ఉంది. కేవలం 10 లక్షల లీటర్లు వస్తున్నాయి. సత్యసాయి పథకం నుంచి తాగునీరు 30 లక్షల లీటర్లు సరఫరా కావాల్సి ఉండగా 12 లక్షల లీటర్లకు మించడం లేదు. జనాభాకు అనుగుణంగా రోజూ 38.50 లక్షల లీటర్ల నీరు రావాల్సి ఉంది. ఏనాడు లక్ష్యం మేరకు సరఫరా కావడం లేదు. ఫలితంగా 20 రోజుల కోసారి కూడా తాగునీరు ప్రజలకు అందడం లేదు. తాడిపత్రి పురపాలికలోనూ తాగునీటికి తిప్పలు తప్పడం లేదు. పురపాలికకు జేసీనాగిరెడ్డి పథకం నుంచే ప్రధానంగా తాగునీరు సరఫరా అవుతోంది. పురపాలిక అధికారులు పెన్నానదిలో 23 బోరుబావులను తవ్వారు. వాటి నుంచి కూడా నీరు సరఫరా చేస్తున్నారు. ఇక్కడ 1.30 లక్షల మంది జనాభా ఉంది. రోజూ 80 లక్షల లీటర్ల నీరు సరఫరా అవుతోంది. రోజుకు పట్టణ ప్రజలకు 160 లక్షల లీటర్ల నీరు అవసరం. నీటి వనరుల నుంచి అంత నీరు సరఫరా కావడం లేదు. రెండు రోజులకోసారి కుళాయిలకు నీరు వదులుతున్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. గుత్తిలో 14 ట్యాంకర్ల ద్వారా నీటిని ప్రజలకు అందిస్తున్నాం. వైటీచెరువు, సత్యసాయి పథకాల నుంచి తగినంత నీరు రావడంలేదు. త్వరలోనే పట్టణంలో అదనంగా బోర్లు ఏర్పాటు చేస్తాం. తాడిపత్రిలో పురపాలిక సంఘం అధ్యక్షుడు జేసీ ప్రభాకరరెడ్డి రోజూ ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక రూపొందించారు. అదనంగా ఆరు ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మిస్తామన్నారు. అమృత్ పథకం కింద పనులు చేపట్టేందుకు త్వరలోనే టెండర్లు చేపడతాం. త్వరలో పనులు పూర్తి చేస్తాం.


# మిగులు రేషన్ బియ్యం స్వాహా!



కొత్తచెరువు,:పేదల అందాల్సిన బియ్యం పక్కదారి పట్టింది. మిగులు బియ్యం ప్రభుత్వానికి అప్పగించకుండా డీలర్లే స్వాహా చేయడం గమనార్హం. తెదేపా కూటమి ప్రభుత్వం వచ్చాక పలుచోట్ల కొత్త డీలర్లు నియమితులయ్యారు. గత ప్రభుత్వంలో వైకాపా మద్దతు డీలర్లు కొందరు.. కార్డుదారులకు పంపిణీ చేయగా మిగులు బియ్యం అప్పగించాల్సి ఉంది. కొత్తగా వచ్చిన డీలర్లకు ఇవ్వాల్సిన కేటాయింపులు తగ్గటంతో బఫర్ బియ్యం బండారం బయట పడింది. ఒక్కో దుకాణంలో 20 క్వింటాళ్ల నుంచి 30 క్వింటాళ్ల వరకు మిగులు రావాల్సి ఉందని కొత్త డీలర్లు చెబుతున్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ, పౌరసరఫరాల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం కనిపించలేదని పలువురు వాపోతున్నారు. సాధారణంగా ప్రతినెలా మిగులు సరకుతో కలిపి కోటా కేటాయిస్తారు. లబ్ధిదారులు కార్డున్న దుకాణంలో కాకుండా మరెక్కడైనా పొందే వెసులుబాటు ఉంది. దీంతో కార్డుదారులకు బియ్యం అయిపోయాయంటూ మరో చోటకెళ్లి తీసుకోమని సలహా ఇస్తున్నారు. లేదంటే బయోమెట్రిక్ తీసుకుని వచ్చే కోటాలో ఇస్తామని పంపుతున్నారు. లబ్ధిదారులను వంచిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు.

కొత్తగా బాధ్యతలు తీసుకున్న డీలర్లుకు కేటాయింపు తగ్గడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకటి, రెండు క్వింటాళ్లంటే ఎలాగోలా సర్దుకోవచ్చు. 20-30 క్వింటాళ్లంటే ఎలాగని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్తే స్పందన లేదంటున్నారు.

# ఆదరణ కోల్పోతున్న రాష్ట్ర పశుసంవర్ధక శిక్షణ కేంద్రం



మండపేట : అత్యాధునిక బోధన.. వైద్య పరికరాలు.. క్షీర సాంకేతిక దర్శిని ప్రదర్శనశాల.. సుశిక్షితులైన పశువైద్యులతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరెన్నికగన్న మండపేటలోని రాష్ట్ర పశుసంవర్ధక శిక్షణ కేంద్రం వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా క్రమంగా ప్రాభవం కోల్పోతోంది. సంయుక్త సంచాలకుల స్థాయి అధికారి ఆధ్వర్యంలో నడవాల్సిన ఈ కేంద్రంలో పశువైద్యుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. గడిచిన అయిదేళ్లలో దీనిని పట్టించుకున్న వారు లేరు. కూటమి ప్రభుత్వంలోనైనా పూర్వ వైభవం వస్తుందని వైద్యులు, పశుపోషకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కుడు, ఉప సంచాలకుడు, ఇద్దరు సహాయ సంచాలకులు, ముగ్గురు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు ఉండాల్సిన కేంద్రంలో కేవలం ఒక సహాయ సంచాలకులు, ఇద్దరు వెటర్నరీ అసిస్టెంట్లున్నారు. అటెండర్లు కూడా సరిపడా లేరు. ఇక్కడ శిక్షణతోపాటు అత్యాధునిక పశువైద్య సేవలు అందిస్తారు. సమీప గ్రామాల్లో పశువైద్యం సౌకర్యం లేకపోయినా.. వైద్యం అందించినా వ్యాధి తీవ్రత తగ్గకపోయినా ఇక్కడికి తీసుకొస్తారు. క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలు సైతం ఎంతో దిగ్విజయంగా నిర్వహిస్తారనే పేరుంది. సిబ్బంది కొరత కారణంగా వీటన్నింటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి పశువైద్యులు గైనకాలజీకి సంబంధించి చికిత్స విధానాన్ని, ఆధునిక వైద్య పద్ధతులు తెలుసుకునేందుకు ఇక్కడ పది రోజులు శిక్షణకు వస్తుంటారు.

బ్యాచ్‌కి 15 మందితో నెలకు 3 చొప్పున ఏడాదిలో కనీసం 36 బ్యాచ్‌లు శిక్షణ పొందుతాయి. జూనియర్ వైద్యులతోపాటు ఏడీ స్థాయి వారు సైతం శిక్షణ తీసుకుంటారు. వీరికి జేడీ, డీడీతోపాటు ఏడీలు, వీఏఎస్‌లు సైతం శిక్షణ తరగతులు నిర్వహిస్తారు.

# ఇసుక రవాణాలో వసూళ్ల దందా?



హిందూపురం: హిందూపురం సమీపంలోని పెన్నానదిలో ఇసుక వసూళ్ల దందా కొనసాగుతోంది. స్థానికంగా ఉన్న కొంతమంది నది, నదీ తీర ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొని ఇక్కడి నుంచి ఇసుక తరలిస్తే తమకు కప్పం కట్టాల్సిందేనని ఎద్దుల బండి నుంచి రూ. 200, ట్రాక్టర్‌లలో ఇసుక తరలిస్తే రూ. 500 వసూలు చేస్తున్నారు. రెండు నెలల నుంచి ఈ వసూళ్ల దందా నిరాటకంగా కొనసాగుతోంది. సూగూరు, పోచనపల్లి, సంజీవరాయనపల్లి గ్రామాలు పట్టణానికి సమీపంలో ఉన్నాయి. ఈ గ్రామాలకు పెన్నానది దగ్గరగా ఉండటంతో కొందరు దీన్ని అవకాశంగా చేసుకొని పెద్దఎత్తున సొమ్ము చేసుకొంటున్నారు. పట్టణంలో ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలు, ఇతర కార్యక్రమా లు జరుగుతుండటంతో ఇసుకకు అధిక డిమాండ్ ఉంది. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో రహస్యంగా ఇసుక డంప్‌లు కూడా ఏర్పాటు చేసుకొన్నారు. ఇలా రెండు మాసాల వ్యవధిలోనే ఒక్కొక్కరు రూ. లక్షలు వసూలు చేసి సొమ్ముచేసుకొంటున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు సత్వర చర్యలు తీసుకొని దీనిని కట్టడి చేయకపోతే పెన్నానదిలోని ఇసుక పూర్తిస్థాయిలో తరలిపోయే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయంపై డీఎస్పీ మహేశ్‌ను వివరణ కోరగా దృష్టి సారించి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు.

# ఉమ్మడి జిల్లాలో కల్తీతో విక్రయాలు



అనంతపురం:ఉమ్మడి అనంతపురం జిల్లాలో కల్తీ కల్లు ఏరులై పారుతోంది. సహజసిద్ధంగా చెట్ల నుంచి తీసిన కల్లు పది శాతం అవసరాలను తీర్చడం లేదు. వ్యవసాయ క్షేత్రాలు, రహస్య ప్రదేశాల్లో హానికర రసాయనాలతో తయారు చేస్తున్నారు. చాలా మంది కల్తీ కల్లుకు అలవాటు పడి.. రోజూ దాన్ని తాగకుండా ఉండలేని స్థితికి చేరుకుంటున్నారు. కొన్ని రోజులకు ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల పాలవుతున్నారు. కొందరు మతిస్థిమితం కోల్పోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇంతలా కల్తీ కల్లు మాఫియా రెచ్చిపోతున్నా ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడం లేదు. మామూళ్ల మత్తులో మునిగి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని హిందూపురం, మడకశిర, రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లో డిమాండ్‌కు సరిపడా ఈత చెట్లు లేవు. దీన్ని అక్రమార్కులు ఆసరాగా చేసుకుని కల్తీ దందా సాగిస్తున్నారు. పది లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు కలుపుతారు. డైజోఫాం, క్లోరోహైడ్రేట్ తదితర రసాయనాలను వాడుతున్నారు. మొత్తం మిశ్రమాన్ని నీటి తొట్టెలో కలియ తిప్పుతారు. తీపి కోసం శాక్రిన్, నురగ రావడానికి అమ్మోనియం కలుపుతారు. ఇలా ఉదయం తయారు చేసిన మిశ్రమానికి ఈస్ట్ కలిపి సాయంత్రం వరకు పులియబెడతారు. ఆల్ఫ్రోజోలం అనే హానికరమైన రసాయనాన్ని వినియోగిస్తున్నారు. అల్ఫ్రాజోలం గ్రాము ధర రూ. 500. ఒక గ్రాముతో డ్రమ్ము కల్లు తయారు చేయవచ్చు. అంటే సుమారు 300 సీసాలు తయారుచేసి ఒకదాన్ని రూ. 40కు విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. రసాయనాలను హైదరాబాద్ నుంచి గుత్తి, గుంతకల్లు మీదుగా తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం కల్లు దుకాణం పరిధిలో ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి? వాటి నుంచి రోజుకు ఎంత ఉత్పత్తి అవుతోంది? అనే వివరాలు పక్కాగా ఉండాలి. ఈత చెట్లకు నంబర్లు కేటాయించాలి. ఎక్సైజ్ అధికారులు రెండు దశాబ్దాల కిందటి లెక్కలనే చూపుతున్నారు. నిబంధనల ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు కల్లు దుకాణాలను పర్యవేక్షించాల్సి ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఆ దిశగా చర్యలు కొరవడ్డాయి. నమూనాలను ప్రాథమికంగా పరీక్షించడానికి అధికారుల వద్ద మినీ కిట్లు ఉంటాయి. అధికారులు నమూనాల ఫలితాలను వెల్లడించడం లేదు. ఆల్ఫ్రోజోలం అనే హానికరమైన రసాయనాన్ని వినియోగిస్తున్నారు. అల్ఫ్రాజోలం గ్రాము ధర రూ. 500. ఒక గ్రాముతో డ్రమ్ము కల్లు తయారు చేయవచ్చు. అంటే సుమారు 300 సీసాలు తయారుచేసి ఒకదాన్ని రూ. 40కు విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. కల్తీ తేలితే కొంత మొత్తం జరిమానా విధించి చేతులు దులుపుకొంటున్నారు. కల్తీ కల్లులో వాడే డైజోఫాం, క్లోరోహైడ్రేట్‌తో నాడీవ్యవస్థ తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఆలోచనా శక్తి తగ్గి.. మతిమరుపు రావడంతోపాటు కాలేయం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. మానసిక, శారీరకంగా కుంగిపోయి.. కుటుంబం, సమాజం పట్ల విచక్షణా రహితంగా ప్రవర్తిస్తారు, దీర్ఘకాలిక వ్యసనంతో మరణం సంభవిస్తుందని పేర్కొంటున్నారు.

# యువతులకు బాసట.. ఉపాధిలో ఊరట..!

కాకినాడ :డ్వాక్రా మహిళల కుటుంబాల్లో విద్యావంతులైన యువతుల స్వయం ఉపాధికి అడుగులు పడుతున్నాయి. చదువుకుని ఖాళీగా ఉన్న అలాంటి వారిని గుర్తించి, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. వీరి కోసం కొత్తగా ఇరుగుపొరుగునే వ్యాపారం (నైబర్‌హుడ్ బిజినెస్) విధానాన్ని తీసుకురాబోతోంది.. చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న మహిళలు, యువతులతో ప్రత్యేకంగా డ్వాక్రా తరహాలో సంఘాలను ఏర్పాటు చేయాలనేది లక్ష్యం. తదుపరి దశలో డ్వాక్రా మహిళల కుటుంబాల్లోని పురుషులు, యువకులకూ విస్తరించాలని యోచిస్తున్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో నైబర్‌హుడ్ బిజినెస్ విధానంపై డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సెర్ప్ సిబ్బంది సర్వే పూర్తి చేశారు. 1,123 గ్రామ సంఘాల్లోని 39,524 డ్వాక్రా సంఘాలకు చెందిన 4,08,198 మంది సభ్యులపై ఈ సర్వే జరిగింది. 56,108 మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి కల్పించాలని కోరారు. ఆసక్తి ఉన్న మహిళలు, యువతులకు ఉపాధి కల్పించేందుకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖతో అనుసంధానం చేయనున్నారు. ఇంటి నుంచి దూరం వెళ్లకుండా ఎక్కడికక్కడ వారి ఆసక్తికి అనుగుణంగా స్వయం ఉపాధి కల్పించాలన్నదే నైబర్‌హుడ్ బిజినెస్ లక్ష్యం.



వీరిని గ్రూపులుగా ఏర్పరచి, సహకార సంఘాల కింద రిజిస్టర్ చేస్తారు. చదువుకు అనుగుణంగా 12 రకాల విభాగాల్లో 49 జీవనోపాధులు కల్పిం చేలా కార్యాచరణ చేస్తున్నార్వ ప్రభుత్వాలు, ఆర్థిక సంస్థల నుంచి సహకారం అందిస్తారు. పదో తరగతి లోపు: 2,35,390 పదో తరగతి: 60,322 ఇంటర్ – 17,358 డిగ్రీ – 4,039 పీజీ – 896 సాంకేతిక విద్యావంతులు : 325 నిరక్షరాస్యులు : 89, 596 త్వరలో యూనిట్ల మంజూరు నైబర్‌హుడ్ బిజినెస్ సర్వేలో స్వయం ఉపాధికి ఆసక్తి చూపిన వారికి త్వరలో యూనిట్లు మంజూరు చేస్తారు. ఈలోగా గుర్తించిన వారి ఆసక్తికి అనుగుణంగా యూనిట్లను ప్రతిపాదిస్తాం.

# పంచాయతీలకు జవసత్వాలు



ఏలూరు :ఎన్డీయే ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి చేయూత అందిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులను కోతలు లేకుండా విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలో 937 గ్రామ పంచాయతీలు ఉండగా 2023–24 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం రెండో విడత టైడ్ గ్రాంటు కింద రూ. 22.64 కోట్లు విడుదల చేసింది. జనాభా, ప్రాంతం వారీగా గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల పరిషత్తులకు 15, జిల్లా పరిషత్తుకు 15 శాతం చొప్పున అందజేస్తారు. ఇలా వినియోగించుకోవచ్చు.. బేసిక్ గ్రాంటు ఏటా రెండు దఫాలుగా విడుదలవుతుంది. గత ప్రభుత్వంలో ఆగిన రెండో విడత నిధులను ఎన్డీయే ప్రభుత్వం రాగానే విడుదల చేసింది. మేజరు పంచాయతీలకు రూ. 5 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు, మైనర్ పంచాయతీలకు రూ. 90 వేల నుంచి రూ. 3 లక్షల వరకు వచ్చే అవకాశం ఉంది.

వీటితో గ్రామాల్లో అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల పనులు, మొక్కల పెంపకం, విద్యుత్తు బిల్లుల చెల్లింపులు, వీధి దీపాలు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ, ఆరోగ్య కేంద్రాలు, పశు వైద్యశాలల నిర్వహణ చేపట్టడానికి వీలుంటుంది. ఈ– పంచాయతీల అప్ గ్రేడ్‌కు నిధులు వెచ్చించవచ్చు. శ్మశాన వాటికల బాగుకు వాడుకునే వెసులుబాటు ఉంది. గ్రామాల్లో చేతి పంపులు, పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరా, వాన నీటి సంరక్షణ చర్యలు చేపట్టడానికి నిధులు వెచ్చించాల్సి ఉంటుంది. పల్లెలకు ఆర్థిక పరిపుష్టి.. మూడున్నర సంవత్సరాలుగా సర్పంచులు నిధుల మంజూరుకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశారు. అయినా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్రం విడుదల చేసిన నిధులను వివిధ పథకాలకు దారి మళ్లించి పంచాయతీలను నిర్వీర్యం చేశారు. సర్పంచులను ఉత్సవ విగ్రహాల్లా మార్చేశారు. ఎన్డీయే అధికారంలోకి రావడంతో పంచాయతీలకు జవసత్వాలు వచ్చాయి. నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉంది.

గ్రామాల అభివృద్ధికి అవకాశం.. గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సంఘం నిధులు ఉపయోగపడతాయి. పంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చు. జనాభా ప్రాతిపదికన ప్రతి పంచాయతీకి నిధులిస్తాం. సర్పంచులు వాటిని సక్రమంగా వినియోగించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి.

# విచారణలో పట్టు.. వీడనున్న గుట్టు!

కుక్కునూరు: వైకాపా హయాంలో రూ. 13 కోట్ల విలువైన రాయితీపై అందించిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాల గుట్టును అధికారులు విప్పనున్నారు. అవి క్షేత్ర స్థాయిలో ఉన్నాయో.. లేవో పరిశీలించి నివేదిక అందజేయాలని ఎన్డీయే ప్రభుత్వం వ్యవసాయ శాఖను ఆదేశించింది. ఈ నేపథ్యంలో గత నెలలో అధికారులు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. చాలాచోట్ల లబ్ధిదారుల వద్ద అవి లేవని తేలింది.

నిబంధనల ప్రకారం రైతుభరోసా కేంద్రాల్లో ఉంచి, అవసరమైన రైతులకు తక్కువ ధరకు అద్దెకివ్వాలన్నది నిబంధన. కానీ లబ్ధిదారులంతా వైకాపా నాయకులు కావడంతో ట్రాక్టర్లు సహా పరికరాలన్నీ వారి ఇళ్లకే చేరాయి. కొన్నిచోట్ల ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన వాటిని బినామీల పేరుతో చేజిక్కించుకున్నట్లు తేల్చారు. 10 శాతం చెల్లిస్తే చాలు..

ధరలో కేవలం 10 శాతం చెల్లిస్తే చాలు ట్రాక్టర్లు, ఇతర పరికరాలు అప్పట్లో అప్పగించారు. ఇందులో 50 శాతం బ్యాంకు రుణం, 40 శాతం ప్రభుత్వ రాయితీగా ఉంది. పూర్తి లాభసాటి వ్యవహారం కావడంతో నాయకులే లబ్ధిదారులయ్యారు. నిబం ధనలు పాటించాల్సిన వ్యవసాయ శాఖ అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గింది. ఇదీ లక్ష్యం.. రైతు సేవా కేంద్రాల(గత ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాలు) పరిధిలో కస్టమ్ హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పథకం అమలు చేశారు. అయిదు నుంచి 8 మంది వరకు రైతులతో సంఘాలు ఏర్పాటు చేసి ఒక్కో దానికి




రూ. 15 లక్షల విలువైన పరికరాలు అందించారు. ట్రాక్టర్లతో పాటు వీల్ చక్రాలు, దుక్కి యంత్రాలు, వరి, మొక్కజొన్న నూర్పిడి యంత్రాలు, కోత మిషన్లు, ట్రాక్టర్ల ట్రక్కులు, రోట వేటర్లు, వివిధ రకాల స్ప్రేయర్లు, ఇతర పరికరాలు అందించారు. అవి చాలావరకు చేతులు మారినట్లు తెలుస్తోంది. అప్పట్లో వైకాపా నాయకులు సిఫార్సు చేసిన వారికే అందించారన్నది నిర్వివాదాంశం. ఇప్పుడు ఆ వివరాలన్నీ తమ నివేదికలో ప్రభుత్వానికి అందించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

# కుంటుపడుతున్న పట్టణాభివృద్ధి..?

రాయదుర్గం,జిల్లాలోని నగరపాలక, పురపాలక సంఘాల్లో కొన్ని నెలలుగా పన్నుల వసూళ్లు మందగించాయి. ఫలితంగా ఖజానాలు ఖాళీ అవుతున్నాయి. కొన్నింటిలో లక్ష్యాలు అధిగమించినా.. ఎక్కువ మున్సిపాలిటీల్లో వెనుకబడ్డాయి. దాంతో పట్టణాభివృద్ధి కుంటుపడుతోంది. రోడ్లు, మురుగు కాలువలు వంటి పనులకు ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడాల్సి వస్తోంది. గత వైకాపా పాలనలో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులు కూడా పడకేశాయి. వాటిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోకపోవడంతో పట్టణాభివృద్ధిపై అనిశ్చితి నెలకొంది. పురపాలక సంఘాల్లో కొన్నేళ్లుగా పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు జరగడం లేదు. దాంతో ఔట్‌సోర్సింగ్ కార్మికులను నియమించారు. వారికి సాధారణ నిధులతోనే జీతాలు ఇవ్వాల్సి వస్తుంది. ఎక్కువ భాగం నిధులు వారి జీతాలకే సరిపోతుంది. వీధి దీపాలకు ప్రతినెలా ఎల్‌టీ(లోటెన్షన్), నీటి నిర్వహణకు అయ్యే హెచ్‌టీ(హైటెన్షన్) బిల్లులు కూడా రూ. లక్షల మేర చెల్లించాల్సి ఉంటుంది. పారిశుద్ధ్య నిర్వహణకు మందులు, పరికరాలు, డీజిల్ బిల్లులు, తాగునీటి శుద్ధికి కోలరిన్ గ్యాస్, ఆలం కొనుగోళ్లు, విద్యుత్తు నియంత్రికలు, మోటార్లు, లీకేజీ మరమ్మతులు, మున్సిపల్ ఖర్చులకు పన్నులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 12 పురపాలక సంఘాలు ఉన్నాయి. గత ఏప్రిల్ ఒకటి నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు అర్ధ భాగం, అక్టోబరు 1 నుంచి 2025 మార్చి నెలాఖరు వరకు రెండో అర్ధ భాగం ఆయా పట్టణాల్లో వార్షిక పన్నులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక సంవత్సరంలో అర్ధ భాగం పూర్తయ్యింది. సాధారణ ఎన్నికలు, ఉద్యోగుల బదిలీలు, కరవు పరిస్థితులతో వ్యాపారాలు



తగ్గటం, ఇసుక కొరతతో పనులు లేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొని రెండో అర్ధ భాగంలో చెల్లిస్తామనుకోవటం తదితర కారణాలతో పన్నులు వసూలు కాలేదు. ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేసేందుకు 125 రోజుల ప్రణాళికతో బృందాలు ఏర్పాటు చేస్తాం.

రోజువారీలక్ష్యాలను నిర్దేశిస్తాం. ఎక్కువ బకాయిలు చెల్లించని వంద మంది జాబితాలు సిద్ధం చేసి, వసూలు చేస్తాం. మూడేళ్లకు పైబడి బకాయిదారులపై ఛార్జిషీట్లు దాఖలు చేసి కోర్టుకెళతాం. రెవెన్యూ రికవరీ యాక్టు కింద ఆస్తుల జప్తునకు చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పన్నుల బకాయి వసూళ్లు చేపడతాం.

# సరకుల మూట.. పొదుపు బాట

కళ్యాణదుర్గం: రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘాల(ఎఫ్‌పీవో) సభ్యులు వినూత్నంగా ఆలోచించారు. గ్రామాల్లో 'రైతు అంగడి' ఏర్పాటు చేసి పండగల పూట నిత్యావసర సరకులు విక్రయిస్తున్నారు. వారి ప్రయత్నం సత్ఫలితాన్నిస్తోంది. ఆ వచ్చిన లాభాలను పొదుపు చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం, కూడేరు, కుందుర్పి, బెళుగుప్ప, శెట్టూరు, రాప్తాడు, ఆత్మకూరు మండలాల్లో 14 రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘాలు(ఎఫ్‌పీవో) ఉన్నాయి. వాటిలో 5వేల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరంతా సమావేశమై పండగల సమయంలో కాస్త తక్కువ ధరకే ఓ కుటుంబానికి సరిపడే నిత్యావసరాలు విక్రయించాలని ఆలోచించారు. వీరికి ఏఎఫ్ ఎకాలజీ ప్రోత్సాహం అందిస్తోంది. మొత్తం రూ. 14 లక్షల విలువైన 16 రకాల సరకులను హోల్‌సేల్‌గా కొనుగోలు చేశారు. వాటిని ఓ సంచిలో ఉంచి దసరా కిట్‌గా తయారు చేశారు. కిట్లను గ్రామాల్లో 'రైతు అంగడి' ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. ఇప్పటి వరకు 1000 కిట్లు తయారు చేశారు. ఒక్కోటి రూ. 700కు అమ్ముతున్నారు. ఒక్కో కిట్టుపై రూ. 50 లాభం వచ్చేలా నిర్ణయించారు. అది కూడా వారి



ఎఫ్‌పీవోల పొదుపులోకి చేరనుంది. దీపావళి నాటికి 3వేల కిట్లు విక్రయించాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నారు. పండగకు అవసరమైన సరకులు కొనేందుకు గ్రామీణులు పట్టణాలకు వెళ్లాల్సి వస్తుంది. అందుకు వారు పనులు వదులుకుని, ఓ రోజంతా కేటాయించాలి. పైగా వ్యయ ప్రయాసకులోను కావాల్సి వస్తుంది. దీన్ని గుర్తించిన ఎఫ్‌పీవోలు పండగ సరకులను కిట్లుగా తయారు చేసి స్థానికంగా విక్రయిస్తున్నారు. ప్రజలు సైతం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# ఉచిత శిక్షణ.. ఉపాధికి నిచ్చెన

కల్లూరు: వివిధ అంశాల్లో తీర్ఫిదునిస్తోంది. శిక్షణతో సరిపెట్టక అర్హులైనవారికి రుణాలిచ్చి తమ కాళ్లపై తాము నిలబడేలా తీర్చిదిద్దుతోంది. ఇప్పటికే వేలాది మంది శిక్షణ తీసుకుని స్వయం ఉపాధి సాధించడం విశేషం. కర్నూలు నగరంలో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను 2003లో ప్రారంభించారు. అప్పటినుంచి గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నిరంతరం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 10, 13, 30 రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. ఈ సమయంలో వారికి ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తారు. ప్రతి నెలా ఏదో ఒక రంగంలో తర్ఫీదు ఇస్తుంటారు. యువతలో నైపుణ్యాలను వృద్ధి చేసి స్వయం ఉపాధి కల్పించడమే సంస్థ ముఖ్య ఉద్దేశం. సంస్థ ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు 8,788 మందికి శిక్షణ ఇచ్చారు. ఇందులో పురుషులు 2,291 మంది, మహిళలు 6,497 మంది ఉన్నారు. 2,401 మందికి బ్యాంకు రుణ సదుపాయం కల్పించారు. పురుషులకు ద్విచక్రవాహన మరమ్మతులు, సర్వీసింగ్, చరవాణుల రిపేరు, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రికల్ హోం వైరింగ్, ప్లంబింగ్, శానిటరీ, ఎలక్ట్రికల్ మోటారు రీవైండింగ్, టైలరింగ్, డ్రస్ డిజైనింగ్ ఫర్ మెన్, సీసీ టీవీ కెమెరా ఇన్‌స్టలేషన్ సర్వీసింగ్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, పాడిపరిశ్రమ, వర్మీ కంపోస్టు తయారీ, గొర్రెల పెంపకం తదితర వాటిపై శిక్షణ ఇస్తారు. మహిళలకు టైలరింగ్, డ్రస్ డిజైనింగ్, బ్యూటీషియన్, పెళ్లికుమార్తె మేకప్, మెహందీ వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ, మగ్గం, ఫ్యాబ్రిక్, పెయింటింగ్ తదితర వాటిల్లో శిక్షణ ఉంటుంది. కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఆయా వృత్తిలో శిక్షణ పొందాలంటే ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏఏ రంగాలలో శిక్షణ




ఇస్తారో సంస్థ ప్రతినిధులు ముందుగా పత్రికా ప్రకటనల ద్వారా, గ్రామాల్లో పొదుపు సంఘాల ద్వారా, ఆయా ప్రభుత్వ శాఖలు, సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం ఇస్తారు. మరిన్ని వివరాలకు కల్లూరు తహసీల్దారు కార్యాలయం సమీపంలోని సంస్థ కార్యాలయంలో ప్రతినిధులను సంప్రదించవచ్చు. సంస్థలో నిరంతరం శిక్షణ కార్యక్రమాలు జరుగుతుంటాయి. తూతూమంత్రంగాకాక వృత్తిపై పట్టు సాధించేలా ఉంటుంది. ప్రాక్టికల్స్ సైతం నిర్వహిస్తారు. అందులో ఉత్తీర్ణత సాధిస్తే ధ్రువపత్రం ఇస్తారు. దీనిద్వారా బ్యాంకుల నుంచి రుణం పొంది స్వయం ఉపాధిలో రాణించేందుకు అవకాశముంటుంది. ఆసక్తి కలిగిన వారికి రుణాలు మంజూరు చేయించి ఆర్థిక తోడ్పాటు అందిస్తుంటారు. దీంతోపాటు శిక్షణ పూర్తైన తర్వాత యువతకు.. ఆయా వృత్తులకు సంబంధించిన కిట్లను సైతం ఉచితంగా అందజేస్తున్నారు.

# గురుకులాలకు అసౌకర్యాల మకిలి

ఏలూరు:గురుకుల పాఠశాలలు, కళాశాలలకు అసౌకర్యాల మకిలి పట్టింది. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలతో ఎటు చూసినా సమస్యలే. చాలీచాలని తరగతి గదులు, నాణ్యత లేని ఆహారం, ఏళ్లుగా పెంచని మెస్‌ఛార్జీలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది. గురుకులాల్లో కొన్ని చోట్ల తరగతులు, మరికొన్ని చోట్ల వసతి గృహాలు సరిపోవడం లేదు. జంగారెడ్డిగూడెంలో అయిదో తరగతి నుంచి ఇంటర్ వరకు 500 మంది ఉన్నారు. తరగతి గదులతోపాటు 80 మంది విద్యార్థినులకు వసతి కల్పించేందుకు రెండు డార్మెటరీల నిర్మాణం చేపట్టారు. నిధుల సమస్యతో రెండేళ్లుగా పనులు నిలిచాయి. రూ. 50 లక్షల వరకు బిల్లులు బకాయిలున్నట్లు తెలుస్తోంది. కనీస వసతులు లేకుంటే ఎలా?.. గురుకులాల్లో కనీస వసతుల్లేక విద్యార్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నూజివీడు, పెదవేగి, వట్లూరులో మరుగుదొడ్ల నిర్వహణ అధ్వానంగా ఉంది. మరుగుదొడ్లకు తలుపులు, గొళ్లేలు లేనందున ఇబ్బందులు పడుతున్నారు. ఆట స్థలాలు లేక క్రీడలకు దూరంగా ఉంటున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ ఏజెన్సీకి అప్పగించగా వారు చీపుర్లు, ఇతర పారిశుద్ధ్య సామగ్రి కూడా సమకూర్చడం లేదు. పెనుగొండలో 480 మంది విద్యార్థులకు 36 మరుగుదొడ్లు ఉన్నందున నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. రెండు జిల్లాల్లో 74 మంది వంట మనుషులకు గాను 50 మంది మాత్రమే ఉన్నారు. పెనుగొండ గురుకులంలో మొత్తం 480 మంది ఉంటే 10 తరగతి గదులు మాత్రమే ఉండటంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చింతలపూడిలో వసతి గృహం, కళాశాలకు భవనం నిర్మాణం తలపెట్టగా 70 శాతం మాత్రమే పూర్తయింది. పూర్తయిన గదుల్లో వసతి కల్పిస్తూ తరగతులు నిర్వహిస్తున్నారు.



 Volume : 1 Issue No : 246 నమస్తే భారత్ Thursday,November,21,2024 గురువారం, నవంబర్, 21, 2024

## ఖాళీ బీర్ బాటిల్స్‌తో అద్భుతం.. ఆలోచన ఉండాలే కానీ భారీ ఆదాయం



వ్యాపారంచేయాలి.. మంచి ఆదాయం ఆర్జించాలి. మనతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించాలి. మనలో చాలా మందికి ఉండే కోరిక ఇది. అందుకే చాలా మంది ఏదో ఒక రోజు వ్యాపారం ప్రారంభించాలనే ఆలోచనతో ఉంటారు. ఆ దిశగా అడుగులు వేస్తుంటారు. ఉద్యోగంలో చేరిన తొలి రోజు నుంచే వ్యాపారం గురించి ఆలోచించే వారు ఎంతో మంది ఉంటారు. అయితే వ్యాపారం అనగానే లక్షల్లో పెట్టుబడి, లాభాలు వస్తాయో రావో అనే ఆలోచనతో వెనకాముందు అవుతుంటారు. కానీ వినూత్నంగా ఆలోచిస్తే మాత్రం భారీగా లాభాలు ఆర్జించవచ్చు. మంచి ఆలోచనే ఉండాలి కానీ.. ఎందుకు పనికిరావనుకునే బాటిల్స్‌తో కూడా అద్భుతం సృష్టించవచ్చు. అలాంటి ఒక బెస్ట్ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఖాళీ బీర్ బాటిల్స్‌తో ప్రారంభించే ఈ వ్యాపారంతో భారీగా లాభాలు ఆర్జించవచ్చు. బీర్ బాటిల్స్‌ను క్రిస్టల్స్‌గా మార్చి విక్రయిస్తే లాభాలు ఓ రేంజ్‌లో ఉంటాయి. ఈ క్రిస్టల్స్‌ను కొన్ని కంపెనీలు.. గాజు పాత్రలు, సీసలు, గ్లాసులను తయారు చేయడంలో ఉపయోగిస్తాయి. అలాగే కొన్ని నిర్మాణ సంస్థలు సైతం బీర్ బాటిల్స్ నుంచి తయారు చేసే క్రిస్టల్స్‌ను ఉపయోగిస్తుంటారు. కాబట్టి వీటికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఈ బిజినెస్‌ను మొదలుపెట్టాలనుకుంటే ముందుగా గ్లాస్ బాటిల్ పౌడరింగ్ మిషన్‌ను కొనుగోలు చేయాలి. ఈ మిషిన్ ధర రూ.50వేల నుంచి రూ. రెండున్నర లక్షల వరకు ఉంటుంది. స్క్రాప్ పాయింట్స్ లేదా నేరుగా వైన్స్ లేదా బార్ల నుంచి బీర్ బాటిల్స్‌ను కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా సేకరించిన బాటిల్స్‌ను మిషిన్స్‌లో వేస్తే బాటిల్స్ అన్నీ క్రిస్టల్స్ రూపంలోకి మారుతాయి. ఈ క్రిస్టల్స్‌ను కిలోల చొప్పు విక్రయించుకోవచ్చు. లాభాల విషయానికొస్తే... ఒక టన్ను గ్లాస్ క్రిస్టల్స్ రూ.8000 పలుకుతుంది. అయితే దీని తయారీకి మనకు అయ్యే ఖర్చు కేవలం రూ. 3000 మాత్రమే. అంటే ఒక టన్ను క్రిస్టల్స్ విక్రయిస్తే సుమాఉరూ. 5000 వరకు లాభం ఉంటుంది. నెలకు తక్కువలో తక్కువగా 10 టన్నుల క్రిస్టల్ అమ్మితే రూ. 50 వేలు సంపాదించవచ్చు.

# పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చిన ఇజ్రాయిల్

గాజాపై ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధానికి అక్టోబరు 7వ తేదీతో ఏడాది పూర్తవుతుంది. హమాస్ దాడిని ఒక సాకుగా చూపించి ఇజ్రాయిల్ గాజాపై మానవ మారణహోమం ప్రారంభించింది. హమాస్‌ను నిర్మూలించేందుకే తాను గాజాపై దాడి చేస్తున్నానని చెప్పింది. ఆ లక్ష్యం సాధించడం అటుంచి ఇజ్రాయిల్ ఈ రోజుకు వచ్చేసరికి మొత్తం పశ్చిమాసియాను నిప్పుల కొలిమిగా మార్చింది. లెబనాన్, ఇరాన్, సిరియా, ఎమెన్, ఇరాక్‌లపై దాడికి ఒడిగడుతున్నది. ఇజ్రాయిల్ దురాక్రమణలో భాగంగా వేసే ప్రతి అడుగునూ బలపరుస్తూ అమెరికా గట్టిగా వత్తాసుదారుగా నిలిచింది. గత పక్షం రోజులలో లెబనాన్‌పై ఇజ్రాయిల్ చేస్తున్న సైనిక దాడులు యుద్ధం స్వభావాన్నే మార్చేశాయి. ఒక పథకం ప్రకారం మొదలుపెట్టిన దాడిలో అది దక్షిణ లెబనాన్‌పై ముమ్మర వైమానిక దాడులకు దిగింది. పేజర్లు ఇతర సమాచార సాధనాలను ఉపయోగించి హిజ్బుల్లా నాయకుల హత్యలకు పాల్పడింది. సంస్థ కేంద్రంలో వున్న హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి హసన్ నస్రుల్లాను ఒక బంకర్ విధ్వంసక బాంబర్‌తో హత్య చేయడంతో యుద్ధం మరింత తీవ్రమైంది. దక్షిణ లెబనాన్‌పై ఒక పరిమిత స్థానిక లక్ష్య నిర్దేశిత భూతల యుద్ధం ప్రారంభిస్తున్నట్టు ఇజ్రాయిల్ అక్టోబర్ ఒకటిన ప్రకటించింది. అయితే వాస్తవంలో అది పూర్తి స్థాయి భూతల యుద్ధం కోసం లెబనాన్ సరిహద్దులలో భారీ సంఖ్యలో బలగాలను మొహరించింది. ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో ఒక దుష్ట రాజ్యం. అన్ని అంతర్జాతీయ చట్టాలనూ, ఒప్పందాలనూ ఉల్లంఘించి అది దేశ దేశాలలో పథకం ప్రకారం హత్యలు, దాడులు సాగిస్తున్నది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఇరానియన్ భూభాగంపై వైమానిక దాడులకు పాల్పడ్డం ద్వారా హమాస్ ప్రధాన ప్రతినిధి ఇస్మాయిల్ హనియే ప్రాణాలు తీసింది. నూతనంగా ఎన్నికైన ఇరాన్ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు వెళ్లిన హనియేను బలిగొన్న తర్వాత అది బీరుట్‌ను లక్ష్యంగా చేసుకుని నస్రుల్లాను హతమార్చింది. నస్రుల్లా హత్య తర్వాత హిజ్బుల్లా దాదాపు తుడిచి పెట్టుకు పోయినట్టేనని ఇజ్రాయిల్ ప్రకటించింది. అలాంటి దారుణమైన హూంకరింపులు వాస్తవానికి చాలా దూరంగా వుంటాయి. 1992లో ఇజ్రాయిల్ హిజ్బుల్లా సహ వ్యవస్థాపకుడు, రెండవ కార్యదర్శి అబ్బాస్ అల్ ముసావీని హత్య చేసినట్టు ప్రకటించింది. ఆ స్థానంలో నస్రుల్లా వచ్చాడు. తను రెండు సార్లు ఇజ్రాయిల్ సైన్యం దురాక్రమణను ప్రతిఘటించాడు. హిజ్బుల్లా చేతుల్లో రెండుసార్లు పరాజయం పాలైన తర్వాత 2006లో ఇజ్రాయిల్ తను అనుకున్న లక్ష్యం సాధించలేక పోయినట్టు అంగీకరించాల్సి వచ్చింది. ఇదివరకటి తన దుస్సాహసాలకు ఏ గతి పట్టిందో ఇజ్రాయిల్ మరచి పోయినట్టు కనిపిస్తుంది. పశ్చిమాసియాలో అమెరికాకు బలమైన స్థావరంగా వున్న ఇజ్రాయిల్ అమెరికా భాషనే మాట్లాడుతున్నది. 'ఉధృతం నుంచి ఉపశమనం' అంటూ అది తన సైనిక వ్యూహాన్ని ప్రకటించింది. ఇదో లోపభూయిష్టమైన అవగాహన, విఫల వ్యూహం. ఉధృత సైనిక దాడితో శత్రువు లొంగిపోవలసి వస్తుందనేది ఈ వ్యూహంలో వుండే ఆలోచన. అయితే ఈ వ్యూహం ప్రకారమే విజయాలు దక్కుతాయనే గ్యారంటీ ఏమీ లేదని చెప్పడానికి చరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా లిబియాలలో అమెరికా దారుణంగా ఓడిపోవడం చూశాం, ఇప్పుడూ ఇజ్రాయిల్‌కు అదే గతి పట్టబోతున్నది. హిజ్బుల్లా దళాలు తమ దాడులతో నిస్సహాయ స్థితిలో పడిపోయాయనీ, కనుక ఇరాన్ కూడా ఆ ప్రభావానికి గురై బలహీనంగా మారిందని యుద్ధోన్మాద ఇజ్రాయిల్ నాయకులు అంచనా వేస్తున్నారు. ఇరాన్‌పై సైనిక దాడులు జరగాలని, ఆ దేశ అణు కేంద్రాలనూ లక్ష్యంగా చేసుకోవాలనీ చెబుతున్నారు. ఇరాన్‌లో ప్రభుత్వ మార్పు తీసుకురావడం గురించీ, పశ్చిమాసియా రాజకీయ ముఖచిత్రం మార్పు గురించీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మాట్లాడుతున్నారు. ఈ విశృంఖల భావాలతో రెచ్చిపోయిన ఇజ్రాయిల్ పశ్చిమాసియాలో తన ఆధిపత్యం నెలకొల్పుకోవాలని నిర్యక్ష్యపూరితంగా ప్రయత్నిస్తోంది. అది అమెరికా ప్రయోజనాలకూ ఉపయోగకరమవుతుంది. ఇజ్రాయిల్‌ను నిలవరించడానికి తన ప్రయోజనాలు కాపాడుకోవడానికి ఇరాన్ ఇప్పుడు ఆ దేశంపై 180కి పైగా మిసైళ్లను ప్రయోగించింది. తమ గగనతలంపై ఇజ్రాయిల్ దాడి చేశాక ఇరాన్ ప్రతీకార దాడి చేయడం ఇది రెండోసారి. అమెరికా నుంచి, దాని మిత్ర దేశమైన బ్రిటన్ వంటి దేశాల నుంచి తిరుగులేని మద్దతు వల్లనే ఈ ప్రాంతంలో ఇజ్రాయిల్‌కు ధైర్యం వస్తున్నది. ఈ సంఘర్షణ ప్రతి దశలోనూ అమెరికా నుంచి ఇజ్రాయిల్‌కు మద్దతు లభిస్తూనే వుంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మరే దేశానికీ ఇవ్వనంతగా 12,400 కోట్ల డాలర్ల సహాయం అందించింది. 2016 నుంచి చూస్తే దశాబ్ది సహాయం పథకంలో భాగంగా ఇజ్రాయిల్ ఏటా మొత్తం 3800 కోట్ల డాలర్ల సహాయం అందుకున్నది. గాజాపై ఇజ్రాయిల్ దాడి ప్రారంభించిన రోజున అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరింత సైనిక సహాయం అందిస్తామని వాగ్దానం చేశారు. పేలుడు పదార్థాలు, విధ్వంసక పరికరాలు అందించి ఇజ్రాయిల్ ఉక్కు చట్రాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇజ్రాయిల్ రక్షణ బలగాలు మానవ హక్కుల హననానికి పాల్పడుతున్నారని వస్తున్న నివేదికలను బొత్తిగా పెడచెవిన పెట్టి అమెరికా ఆగష్టులో ఇజ్రాయిల్‌కు తమ దేశ సైనిక పరిరకాలను, ఆయుధాలను కొనుగోలు చేయడం కోసం 3500 కోట్ల డాలర్ల అదనపు సహాయం పంపించింది. గత ఒక్క ఏడాదిలోనే ఇజ్రాయిల్ ఆయుధ పాటవం పెంపు కోసం 1400 కోట్ల డాలర్ల సాయం లభించింది. వీటన్నిటినీ మించి అమెరికా ఇజ్రాయిల్‌కు మద్దతుగా యుద్ధ విమానాలు, క్షిపణి విధ్వంసక ఆయుధాలు తరలించింది. ఇరాన్ మిసైళ్లను తిప్పికొట్టడంలో తమ సైన్యం కీలకమైన వ్యూహాత్మక పాత్ర పోషించిందని అమెరికా ప్రకటించింది. బ్రిటన్ కూడా అలాంటి ప్రకటనే చేసింది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఇన్ని విధాల ఆర్థిక, ఆయుధ సహాయం అందిస్తుంటే కాల్పుల విరమణకూ యుద్ధ ప్రజ్వలన చల్లార్చడానికి ప్రయత్నిస్తున్నాని మాట్లాడటం కేవలం కంటి తుడుపు, పసలేని పల్లవి మాత్రమే. పాలస్తీనాతో



సంఘీభావం అనే విధానం నుంచి వైదొలగిన భారత ప్రభుత్వం అమెరికాకు, ఇజ్రాయిల్‌కు కూడా వ్యూహాత్మక భాగస్వామిగా వుంది. 12 నెలల్లోగా అన్ని ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయిల్‌ను ఆదేశిస్తూ ఐక్యరాజ్యసమితి ముందుకొచ్చిన తీర్మానంపై ఓటింగులో పాల్గొనకుండా వుండిపోయింది. ఇజ్రాయిల్ పథకం ప్రకారం హత్యలు చేయించడాన్ని ఖండించే బదులు భారత ప్రభుత్వం మౌనంగా వుండిపోయింది. నెతన్యాహూతో జరిపిన ఫోన్ సంభాషణలో ప్రధానమంత్రికి టెర్రరిజాన్ని ఖండించేందుకు సమయం దొరికింది గానీ గాజా, లెబనాన్‌లపై ఇజ్రాయిల్ మారణ యుద్ధాన్ని ఖండించేందుకు ధైర్యం కూడగట్టుకోలేక పోయారు. భారత సైనిక దళాల ప్రధానాధికారి ఇజ్రాయిల్ పేజర్ బాంబులను గొప్ప దెబ్బగా ప్రశంసించారేగాని అలాంటి దాడులను ఖండించలేదు. అత్యంత లజ్జావిహీనమైన రీతిలో ప్రభుత్వం పేలుడు పదార్థాల, విడిభాగాల రవాణాను అనుమతిస్తున్నది. భారత్‌లో తయారైన డ్రోన్లను పాలస్తీని యన్లపై ప్రయోగించడానికి ఒప్పుకొంటున్నది. ఆక్రమిత ప్రాంతాల హక్కుల కోసం నిలబడే స్థితి నుంచి ఆక్రమణదార్ల వైపున నిలిచేవిధంగా మన విదేశాంగ విధానంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఎంతటి మార్పు తీసుకొచ్చిందో వీటన్నిటినీ బట్టి విదితమవుతుంది. ఇజ్రాయిల్ దురాక్రమణ ప్రపంచ శాంతికి ముప్పుగా మారే ప్రమాదకర దశకు చేరుకున్నది. ఇది మరెంత మాత్రం తీవ్రతరమైనా సర్వ వినాశనకరమవుతుంది. వెంటనే కాల్పుల విరమణ చేయాలని కోరుతూ ప్రపంచ వ్యాపితంగా ప్రజలు ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా సమీకృతమవుతున్నారు. ఆయు ధాలను తరలించడానికి గానీ, వాటిని చేరవేసే పడవలు రేవులో దిగడానికి గానీ వారు అనుమతించడం లేదు. ఇజ్రాయిలీ యూనివర్సిటీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవలసిందిగా తమ దేశంలో విద్యాలయాలపై విద్యార్థులు ఒత్తిడి తెస్తున్నారు. అలాంటి ప్రతిఘటన కార్యక్రమాలను మన దేశంలోనూ బలోపేతం చేయాలి. మన ప్రభుత్వంపై ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా నిలిపివేసి పాలస్తీనియన్లకు సంఘీభావంగా నిలిచే పరిస్థితి తీసుకురావాలి.

# లెబనాన్‌పై దాడులు మానవ హక్కుల ఉల్లంఘనే





ఐరాస: లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడమేనని ఐరాస శరణార్థుల హైకమిషనర్ ఫిలిప్పో గ్రాండి వ్యాఖ్యానించారు. సాధారణ పౌరులను చంపడంతో పాటు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబు దాడులతో లెబనాన్‌పై విరుచుకుపడటాన్ని తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన లెబనాన్ మీడియాతో మాట్లాడారు. ఇజ్రాయిల్ వైమానిక దాడులు అంతర్జాతీయ మానవహక్కుల చట్టాలను ఉల్లంఘించడంతో పాటు మానవతా కార్యకలాపాలను ప్రభావితం చేస్తున్నాయని అన్నారు. ఇరాన్ మద్దతు గల హిజ్బుల్లా లక్ష్యంగా పేర్కొంటూ ఇజ్రాయిల్ చేపడుతున్న వైమానిక, భూతల దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారని అన్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉన్న అన్ని దేశాలతో పాటు, సాయం అందిస్తున్నవారు ఈ రోజు గాజాలో, లెబనాన్‌లో జరుగుతున్న మారణహోమాన్ని అపాలని అన్నారు. లెబనాన్‌లో వివిధ ప్రదేశాలలో ప్రభావితమైన ఆరోగ్య సదుపాయాలతో పాటు మానవ హక్కుల తీవ్రమైన ఉల్లంఘనల గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ తనకు వివరించిందని గ్రాండి తెలిపారు. పౌరుల నివాసాలపై దాడులు కూడా ఉల్లంఘనలేనని అన్నారు. దాడులతో 2,20,000 మంది సిరియా మీదుగా లెబనాన్ సరిహద్దు దాటారని, వీరిలో 70 శాతం మంది సిరియన్లు, 30 శాతం మంది లెబనాన్ వాసులు ఉన్నారని అన్నారు. అయితే ఇవి ప్రాథమిక అంచనా మాత్రమేనని చెప్పారు. గత శుక్రవారం సిరియా ప్రధాన సరిహద్దు మస్నాపై ఇజ్రాయిల్ దాడులతో విరుచుకుపడిందని, అయితే ప్రజల వలసలు కొనసాగుతున్నాయని అన్నారు. తిరిగి తమ నివాసాలకు చేరుకుంటున్న సిరియన్లకు తగిన భద్రత, కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఇప్పుడు సిరియా ప్రభుత్వంపై ఉందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ఇరాన్ మరింత ఆజ్యం పోస్తుందా? అందులో భాగాంగానే తాజాగా అణు పరీక్షలు నిర్వహించిందా? అక్టోబర్ 5వ తేదీ శనివారం రాత్రి ఇరాన్, ఇజ్రాయెల్ భూభాగాల్లో దాదాపు ఒకే సమయంలో భూకంపం సంభవించడం ఈ అనుమానాలకు మరింత తావిస్తోంది. స్థానిక కాలమాన ప్రకారం రాత్రి 10.45 నిమిషాలకు ఇరాన్ లోని అరదాన్ నగర సమీపంలో సంభవించిన భూకంపం తీవ్రత 4.5గా నమోదు అయ్యింది. అక్కడికి 110కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇరాన్ రాజధాని టెహ్రాన్ లో కూడా ఈ ప్రకంపనలు వచ్చాయని అమెరిక భౌతిక సర్వే విభాగం ధ్రువీకరించింది. తర్వాత కొద్ది నిమిషాలకు ఇజ్రాయెల్ లోనూ భూ ప్రకంపనలు వచ్చాయి. ఇది భూకంపం కాదని..కచ్చితంగా భూగర్భ అణు పరీక్షల పర్యవసానమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. భూకంపం సంభశించింది కూడా అణు ప్లాంట్ కు అతి సమీపంలోనే అంటూ వస్తున్న వార్తలు ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతున్నాయి. భూకంప కేంద్రం ఉపరితలానికి కేవలం 10 కిలోమీటర్ల లోపల ఉండటం చూస్తుంటే భూగర్భ అణు పరీక్షలు జరిగే ఉంటాయని అంటున్నారు. ట్విట్టర్ వేదికగా ఓ నెటిజన్ గత రాత్రి ఇరాన్ అణుబాంబు ప్రయోగించిం ది. సెమ్నాన్ సమీపంలో ఉపరితలం నుంచి 10కి.మీ కింద టెస్ట్ బాంబులను ప్రయోగించారు. దాని ఫలితంగానే 4.6 భూకంప తీవ్ర నమోదు అయ్యిందని పేర్కొన్నాడు. ఇరాన్ భూకంపం ఇజ్రాయెల్ ను భయపెట్టింది. ఇజ్రాయెల్ ఇరాన్ పై దాడి చేస్తుందా లేదా. ఏ దేశము కూడా అణుశక్తితో చెలగాటం ఆడకూడదంటూ మరో నెటిజన్ కామెంట్ చేశారు.

## డిజిటల్ టీవీ సెగ్మెంట్‌లో ఎయిర్‌టెల్ దూకుడు..

# టాటా ప్లే కొనుగోలుకు చర్చలు!

ప్రముఖ టెలికాం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ తన డిజిటల్ టీవీ సెగ్మెంట్‌ను విస్తరించే పనిలో పడింది. అందులో భాగంగా దేశీయ అతిపెద్ద డైరెక్ట్ టు హోమ్ సర్వీస్ ప్రొవైడర్ అయిన టాటా ప్లేని కొనుగోలు చేయాలని చూస్తోంది. ఈమేరకు టాటా గ్రూప్‌తో చర్చలు జరుపుతున్నట్లు ఆంగ్ల మీడియా సంస్థ 'ఎకనామిక్ టైమ్స్' తన కథనంలో పేర్కొంది. ఓవర్-ది-టాప్ స్ట్రీమింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో డిజిటల్ టీవీ విభాగంలో ఎయిర్‌టెల్ తన ఉనికిని బలోపేతం చేసుకొనేందుకు టాటా ప్లేను కొనుగోలుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ఒప్పదం కుదిరి టాటా ప్లేను కొనుగోలు చేస్తే టాటా తన సబ్ స్కేల్ కంటెంట్, ఎంటర్‌టైన్‌మెంట్ కార్యకలాపాల నుంచి నిష్క్రమించాల్సి ఉంటుంది. 2017లో టాటా కన్స్యూమర్ మొబిలిటీ వ్యాపారాన్ని భారతీ ఎయిర్‌టెల్ కొనుగోలు చేసిన తర్వాత.. రెండు సంస్థల మధ్య జరగనున్న రెండో ఒప్పందం కానుంది. ప్రస్తుతం డీటీహెచ్ విభాగంలో 20.77 మిలియన్ల సబ్‌స్క్రైబర్లు, 32.7 శాతం మార్కెట్ వాటాతో టాటా ప్లే మార్కెట్ లీడర్‌గా ఉన్నప్పటికీ.. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఏకీకృత నికర నష్టం రూ.353.8 కోట్లుగా ఉంది. మరోవైపు ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ కూడా నష్టాల్లో ఉంటూనే తాజా త్రైమాసికాల్లో సబ్‌స్క్రైబర్ల




సంఖ్యను పెంచుకుంటూ 27.8 శాతం మార్కెట్ వాటాను దక్కించుకుంది. టాటా ప్లే కొనుగోలుతో ఎయిర్‌టెల్ కస్టమర్ బేస్ పెరుగుతుందని, అదే సమయంలో జియో అందిస్తున్న ఆఫర్లతో పోటీపడే సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని టెక్ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. టైర్-1, టైర్-2 లోని వినియోగదారులు డీటీహెచ్‌కు బదులుగా హోమ్ బ్రాడ్‌బ్యాండ్‌లో ఓటీటీ ప్యాక్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక గ్రామీణ చందాదారులు ఎక్కువగా దూరదర్శన్‌కు చెందిన ఫ్రీ డిష్‌ను ఎంచుకుంటున్నారని తాజా నివేదికలు తెలుపుతున్నాయి.

# హోమ్ లోన్.. ఈ మూడు చిట్కాలు పాటిస్తే ఈజీ..!

మనలో చాలా మంది సొంత ఇల్లు ఉండాలని కలలు కంటారు. కానీ కొంతమందికి సొంత ఇల్లు కొనే ఆర్థిక పరిస్థితి ఉండదు. అటువంటి పరిస్థితుల్లో హోమ్ లోన్ తీసుకోవడం ఉత్తమం. హోమ్ లోన్ ప్రతి నెలా చిన్న ఈఎమ్ఐలు చెల్లించడం ద్వారా సొంత ఇంటి కల నెరవేరుతుంది. రుణ మొత్తాన్ని చెల్లించగల సామర్థ్యం ఉన్న వ్యక్తులకు మాత్రమే బ్యాంకులు హోమ్ లోన్స్ ఇస్తాయి. అయితే చాలా సార్లు బ్యాంకులు లోన్‌ని ఆమోదించవు. ఎందుకంటే తిరిగి చెల్లించలేని పరిస్థితులను బ్యాంక్‌లు అనుమతించవు. అటువంటి పరిస్థితుల్లో మీ హోమ్ లోన్ బ్యాంక్ నుంచి సులభంగా ఆమోదించడానికి ఈ మూడు చిట్కాలను పాటించండి. ఇవి మీకు ఉపయోగంగా ఉంటాయి. ఏదైనా బ్యాంకు గృహ రుణం ఇచ్చే ముందు మీ క్రెడిట్ స్కోర్‌ను ఖచ్చితంగా చెక్ చేస్తుంది. మీ క్రెడిట్ స్కోర్ లోన్‌ను తిరిగి చెల్లించడానికి మీరు ఎంత సామర్థ్యం కలిగి ఉన్నారో చూపిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీ క్రెడిట్ స్కోర్‌ను బాగా ఉంచుకోండి. మీరు మీ అన్ని బిల్లులను సకాలంలో చెల్లించడం ద్వారా మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరచుకోవచ్చు. లోన్ తీసుకుంటున్నప్పుడు ఎక్కువ డౌన్ పేమెంట్ చేయడానికి ప్రయత్నించండి.

సాధారణంగా లోన్ తీసుకునేటప్పుడు మీ డౌన్ పేమెంట్ మొత్తం లోన్ మొత్తంలో 10 నుండి 20 శాతం ఉండాలి. నెలవారీ ఆదాయం ఎక్కువగా ఉన్న వారికి బ్యాంకులు చాలా త్వరగా గృహ రుణాలను మంజూరు చేస్తాయి. అంతేకాకుండా ఉపాధి పరంగా ట్రాక్ రికార్డ్ స్థిరంగా ఉన్న వ్యక్తుల రుణాలను కూడా బ్యాంకులు ఆమోదిస్తాయి. లోన్ తీసుకునే ముందు మీరు ఎక్కువ జీతం ఇచ్చే ఉద్యోగం కోసం వెతకవచ్చు లేదా మీరు ఫ్రీలాన్సింగ్ ఎంపికను కూడా ఎంచుకోవచ్చు.



# పారిశుధ్య కార్మికుల బతుకులు మార్చలేరా?

'దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎంత ప్రధానమో, ప్రజా శ్రేయస్సుకు శుభ్రతతో కూడిన పారిశుధ్యం అంతే ప్రాణ ప్రధానం' అని వందేళ్ల క్రితమే గాంధీ పిలుపునిచ్చారు. అంతేకాదు! ఇంట్లోని మరుగుదొడ్డి, వంటగది శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నొక్కి చెప్పారు. పారిశుధ్య (సఫాయి) కార్మికులు కోడి కూతకు ముందే అపరిశుభ్ర పరిసరాలను, దుర్గంధమయమైన కాలనీలను శుభ్రపరిస్తేనే కదా! ఉదయానికల్లా అందమైన రోడ్లు, వాడలు, కూడళ్లు శుభ్రంగా కళకళలాడేది? వారి సేవలు అనన్య సామాన్యం. పాలకులు మారినా వారి జీవితాల్లో మార్పు లేదు. ఇళ్లూ వాకిళ్లతో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలు, నగరాల పరిశుభ్రత పైనే ప్రజారోగ్యం ఆధారపడి ఉంటుంది. స్వతంత్ర భారతంలో 1981 నాటికి ఒక్క శాతం గ్రామీణ కుటుంబాలకే పారిశుధ్య సదు పాయాలు అందుబాటులో ఉండేవి. 1986లో గ్రామీణ పారిశుధ్య కార్యక్రమం ప్రారంభించారు. 1999లో సంపూర్ణ పారిశుధ్య ఉద్యమంగా మారింది. 2012 నాటికి పారిశుధ్య వసతులున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య 32.7 శాతానికి చేరింది. ఈ నత్తనడక ప్రగతిని వేగవంతం చేయడానికి 2014 అక్టోబర్ 2న, "స్వచ్ఛ భారత్" ప్రారంభిస్తున్నా మన్నారు నాటి, నేటి ప్రధాని మోడీ. పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణంలో, వాడకంలో కొంత మేరకు చైతన్యం వచ్చినప్పటికీ, దేశంలో ఇంకా అనేక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్యలు తీరనే లేదు. ప్రచారార్భాటమే ఎక్కువగా కనిపించింది. "స్వచ్ఛ భారత్" కింద జరుగుతున్న నిర్మాణాల నాణ్యతపై పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ మధ్యనే అసంతృప్తిని వ్యక్తపరిచింది. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్ల వాడకం తగ్గుతున్నదని ప్రపంచ బ్యాంక్ అధ్యయనం నిరుడు పేర్కొంది. అంటే స్వచ్ఛ భారత్ లక్ష్యాలు ఇంకా సంపూర్ణంగా సాధించలేదనేది వాస్తవం. కానీ మన ప్రధానమంత్రి మాత్రం ఈ ఉద్యమం విజయవంతం అయిందని చెప్పుకుంటున్నారు. ఈ అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతి రోజు స్వచ్ఛ భారత్‌కు పదేళ్లు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో పిల్లలతోపాటు చీపురు పట్టి ఊడుస్తూ ఇదే చెప్పుకొచ్చారు. ఈ 'విజయం'లో ప్రధాన భూమిక పోషించిన పారిశుధ్య కార్మికుల మురికి జీవితాల్లో వెలుగులు నింపలేదనేది వాస్తవం. నగరాల్లో, పట్టణాల్లో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ సైట్లకు చేరుస్తున్నారు. ఇలా గుట్టలు గుట్టలుగా పోగయ్యే చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయాలన్న ఆశయాలు నెరవేరడం లేదు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా సుమారు 15 వేల ఎకరాల్లో విస్తరించిన 2411 డంపింగ్ సైట్లను శుభ్రం చేయాలి. దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో చెత్త సేకరణ, విభజన జరిగినప్పటికీ పునశ్శుద్ధి చేయడంలో పాలకుల చిత్తశుద్ధి లోపిస్తున్నది. మరోవైపు పారిశుధ్య కార్మికుల ఆర్థిక పరిస్థితి మారడం లేదు. తరతరాలుగా కొన్ని అట్టడుగు, అణగారిన సామాజిక వర్గాల వారే ఈ పనులను చేస్తున్నారు. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు చాలా అధ్వానంగా ఉన్నాయి. 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని దేశ ప్రజలంతా ఆదమరిచి నిద్రపోతున్న వేళ వేకువజామునే లేచి అపరిశుభ్ర పరిసరాలలోని చెత్తలను, దుర్గంధాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య (సఫాయి) కార్మికుల మురికి బతుకల్లో వెలుగులు రాలేదు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహా నగరాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే 92 శాతానికి పైగా ఉన్నారు. మురుగు నీటి కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే సఫాయి కార్మికుల్లో అధిక భాగం వారే ఉన్నారు. మన దేశంలోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యు.టి) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగరపాలక సంస్థల్లో ఉన్న కార్మికుల్లో 91.9 శాతం ఎస్.సి, ఎస్.టి, ఒ.బి.సి ల నుంచే ఉన్నారు.



వీరిలో ఎస్.సి వర్గం నుంచి అధికంగా 68.9 శాతం ఉండగా, 14.7 శాతం ఒ.బి.సి లు, 8.3 శాతం ఎస్.టి లు ఉన్నారు. 8 శాతం జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగు కాల్వలను, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ 377 మంది చనిపోయారని పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించింది. తరతరాలుగా పారిశుధ్య కార్మికుల మురికి బతుకులను మాత్రం మార్చలేకపో పోతున్నారు. స్వచ్ఛ భారత్ పేరుతో ప్రచారం కోసం సఫాయి కార్మికుల కాళ్లు కడిగి నీళ్లను తల మీద చల్లుకుంటే సరిపోదు. వారి ఆర్థిక, సామాజిక పరిస్థితులను మెరుగు పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పారిశుధ్య కార్మికుల చేసే పనుల్లో ఎన్నో నూతన యంత్రాలను ప్రవేశ పెట్టి వారు ప్రమాదాల బారిన పడకుండా చూడాలి. వారి వేతనాలు పెంచి గౌరవం, భరోసా, భద్రత కల్పించి వారి బతుకుల్లో వెలుగు నింపాలి. సఫాయి కార్మికులు యాచకులు కాదు. వారి వెల కట్టలేని శ్రమ శక్తిని గుర్తించి న్యాయం చేయాలి.

## రొమాంటిక్ సినిమాలు చేయాలనుంది: అనన్య పాండే




'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు అనన్య పాండే ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. తాజాగా 'కంట్రోల్'తో మరోసారి పలకరించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమంది దర్శకుల సినిమాల్లో నటించాలనుందని మనసులో కోరికను బయటపెట్టారు. "కరణ్ జోహార్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలనేది నా కోరిక. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవకాశం వచ్చింది. కానీ, ఆయన సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అలాగే సంజయ్‌లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు. సంజయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జానర్ సినిమాల్లో నటించాను. రొమాంటిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువగా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోషల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటాను' అని చెప్పారు.

# బాలకృష్ణ 109వ సినిమా టీజర్ అప్‌డేట్

టాలీవుడ్ సీనియర్ హీరో బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఎన్‌బీకే 109. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జైపూర్‌లో జరుపుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా జైపూర్‌కు సంబంధించిన షెడ్యూల్ అయిపోయిందని త్వరలోనే టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు దర్శకుడు బాబీ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశాడు. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్‌తో పాటు కన్నడ నటుడు రిషి విలన్ పాత్రల్లో నటించబోతున్నారు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ మూవీలో బాలకృష్ణ గూడ్స్ రైలు నుంచి రెండు బ్యాగులు పట్టుకుని పొగమంచు మధ్యలో నుంచి నడుచుకుంటూ వస్తున్న లుక్, ఇప్పటికే లాంఛ్ చేసిన ఎన్‌బీకే 109 ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఊర్వశి రౌటేలా పోలీసాఫీసర్‌గా కనిపించబోతుంది. చాందినీ చౌదరి కీలక పాత్ర పోషిస్తోంది.



# 'కన్నప్ప' నుంచి మరో పాత్రను రివీల్ చేసిన మేకర్స్.. ఈసారి చందుడు



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపురూ.100 కోట్లబడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్‌బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయ కుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈమూవీని డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితేఈసినిమాకు సంబంధించి ఒక్కొక్క క్యారెక్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాధుడుఅనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించిన కన్నప్ప టీంఆతర్వాత సినీయర్ నటి మధుబాల 'పన్నగ' (అనే చెంచుల దొరసాని పాత్రలో కనిపించబోతుందని.. తెలుగు సినీయర్ నటుడు దేవరాజ్ 'ముండడు'అనే ఎరుకల దొరపాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో పాత్రను విడుదల చేసింది కన్నప్ప టీం.ఈ సినిమాలో నటుడు సంపత్ రామ్ భిల్లు జాతి దొర చండుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. అడవినే భయభ్రాంతుల్ని చేసే భీకర జాతి. నల్ల కనుమ నేలలో పుట్టారు. మొసళ్ళ మడుగు నీరు తాగి పెరిగారు. భిల్ల జాతి అధినేత చండుడు. రాతి గొడ్డళ్లే వీరి ఆయుధం. శత్రువుల రక్తంతోనే అభిషేకం అంటూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.


## మొదట్లో బాధపడ్డా.. ఇప్పుడు అలవాటు పడ్డా..: ప్రియమణి



దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ గుర్తింపు సాధించింది అందాల భామ ప్రియమణి. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా ఉన్నది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడింది. 'నేను మతాంతర వివాహం చేసుకున్నాను. దాంతో నాపై వచ్చినన్ని ట్రోల్స్ ఎవరి మీదా రాలేదు. నేనేదో దేశద్రోహం చేసినట్టు రెచ్చిపోయి మరీ కామెంట్లు పెట్టేవారు. మనసులు కలవడా నికి కులమతాలు అడ్డుకావు. ముస్తాఫా రాజ్ నాకెంతోకాలంగా తెలుసు. మా అభిప్రాయాలు, అభిమతాలు కలిశాయి. పెద్దల అంగీకారం లభించింది. ఎనిమిదేండ్ల క్రితం ఇద్దరం పెళ్లితో ఒకటయ్యాం. ఈ రోజుకు కూడా మా పెళ్లి విషయంలో ట్రోల్స్ వస్తూనే ఉన్నాయంటే నమ్ముతారా!? మొదట్లో ఈ ట్రోల్స్ వల్ల బాధపడేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయా.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. 'జవాన్'తో గత ఏడాది ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మైదాన్, ఆర్టికల్ 370 చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఓటీటీలో విడుదలైన 'భామాకలాపం 2'కు మాత్రం మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు.

# రోజూ ఒక్క లవంగం నమలండి చాలు.. మార్పు మామూలుగా ఉండదు

ప్రతీ ఒక్కరి వంటింట్లో కచ్చితంగా ఉండే వస్తువుల్లో లవంగం ప్రధానమైంది. దాదాపు ప్రతీ కూరలో లవంగం ఉపయోగించాల్సిందే. వంటకు రుచిని ఇచ్చే లవంగంతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా.? అందుకే ఆయుర్వేదంలో కూడా లవంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని నిపుణులు చెబుతుంటారు. ప్రతీ రోజూ ఒక లవంగాన్ని నమలడం వల్ల శరీరంలో జరిగే మార్పులు ఊహకు కూడా అందనవి నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ లవంగం తింటే శరీరంలో జరిగే ఆ మార్పులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..– జీర్ణ సంబంధిత సమస్యలతో బాధడపేవారికి లవంగం బాగా ఉపయోగపడుతుంది. ఇందులోని మంచి గుణాలు జీర్ణ ఎంజైమ్స్ ఉత్పత్తికి ప్రేరేపిస్తుంది. ఆహారాన్ని విడగొట్టడంతో లవంగం ఉపయోగపడుతుంది. ముఖ్యంగా గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలతో బాధపడేవారికి ఇది బాగా ఉపయోగపడుతుంది.–శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో లవంగం బాగా ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఆక్సిడేటీవ్ డ్యామేజ్ నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. లవంగం తీసుకోవడం వల్ల తరచూ వచ్చే జలుబు, జ్వరం వంటి సమస్యల నుంచి బయటపడొచ్చు.–పంటి ఆరోగ్యాన్ని కాపాడడంలో కూడా లవంగా కీలక పాత్ర పోషిస్తుంది. లవంగంలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు చిగుళ్ల సమస్య, పిప్పి పన్ను వంటి సమస్యలను దూరం చేస్తుంది. అందుకే లవంగం ఫ్లేవర్‌తో కూడిన టూత్



బ్రష్‌లను తయారు చేస్తుంటారు. లవంగం నేచురల్ మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగపడుతుంది.–డయాబెటిస్‌తో బాధపడేవారు ప్రతీ రోజూ లవంగాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని మంచి గుణాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిండచంతో పాటు ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది.–గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే రోజూ లవంగాన్ని నమలాలి.ఇందులోని శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కడుపులో మంట సమస్యను తగ్గయిస్తాయి. ప్రాణాంతక వ్యాధులను దూరం చేయడంలో తోడ్పడుతాయి.–లివర్ సంబంధిత సమస్యలతో బాధపడేవారికి కూడా లవంగాలు బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. లవంగం డిటాక్సిఫైర్ లా పనిచేస్తాయి.


# భోజనం చేసాక ఇవి తినండి.. పొట్టలో రాళ్లు అయినా సరే అరిగిపోవాల్సిందే

భోజనం చేసిన తర్వాత పొట్ట ఉబ్బినట్లు, అసౌకర్యంగా, కడుపు నొప్పి వంటి సమస్యలు కొందరిలో వస్తుంటాయి. ఇవి సాధారణమే అయినప్పటికీ వాటిని భరించడం ఒక్కోసారి కష్టంగా ఉంటుంది. ప్రతిసానీ మందులు, ఈనో, సిరప్స్ వేసుకోవడం కూడా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. మీరు ఏం తిన్నా కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అరిగిపోవాలటే జీర్ణక్రియ సవ్యంగా సాగాలంటే కొన్ని ఫుడ్స్ తినడం అలవాటు చేసుకోవాలి. భోజనం చేసిన తర్వాత వీటిని తింటే మీ పొట్టలో ఉన్న ఆహారాన్ని అరిగించేస్తుంది. జీర్ణ ఎంజైమ్స్, సమ్మేళనాలను విడుదలయ్యేలా చేసి జీవక్రియను మెరుగుపరిచేలా చేస్తాయి. ఆహార అణువులను విచ్ఛిన్నం చేయడంలో పోషకాలను శరీరం గ్రహించేలా చేయడంలో కొన్ని రకాల ఆహారాలు చాలా బెస్ట్ గా పనిచేస్తాయి. అవేంటో చూద్దాం. నూనెతో తయారు చేసిన ఆహారాలు, స్పైసీ ఫుడ్స్ తింటే పొట్టలో వికారంగా ఉంటుంది. ఒక్కోసారి పొట్టలో నొప్పి, వాంతి వచ్చినట్లు అనిపిస్తుంది. అలాంటప్పుడు చిన్న అల్లం ముక్క తింటే సరిపోతుంది. అల్లం కషాయం అయినా తాగొచ్చని నిపుణులు చెబుతున్నారు. బొప్పాయిలో జీర్ణ ఎంజైమ్స్ ఉత్పత్తి చేసే లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో పపైన్ అని సమ్మేళనం ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరచంతోపాటు పేగుల ఆరోగ్యాన్నికాపాడుతుంది. తాజా బొప్పాయి తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. పొట్ట నిండుగా ఆహారాన్ని తిన్నాక ఇబ్బంది అనిపించినట్లయితే బొప్పాయి తినండి. పైనాపిల్ చాలా మంది ఇష్టంగా తింటుంటారు.



దాని వాసన తినాలన్న కోరికను పెంచుతుంది. భోజనం చేసిన తర్వాత పైనాపిల్ ముక్కను తింటే ఎంతో మంచిది. ఇందులోని బ్రోమెలైన్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. భోజనం చేసిన తర్వాత పైనాపిల్ ముక్కలు తింటే శరీరం పోషకాల శోషణ కూడా మెరుగుపరుస్తుంది. భోజనం చేసిన తర్వాత చివరలో ఒక కప్పు పెరుగు తింటే పొట్ట సౌకర్యంగా ఉంటుంది. పెరుగులో ప్రోబయెటిక్ పుష్కలంగా ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. మంచి బ్యాక్టీరియాతో నిండిన పెరుగు బోజనం తర్వాత తింటే గ్యాస్ట్రిక్ సమస్యలు రావు.

# ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే ఖర్జూరం



ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతలా మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని ఎన్నో ఔషధ గుణాలు ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతుంటారు. అందుకే ప్రతీ రోజూ ఉదయం ఖర్చూరాలను తీసుకోవాలని చెబుతుంటారు. అయితే ఇవే ఖర్జూరాలను నెయ్యిలో కలుపుకొని తీసుకోవడం వల్ల మరెన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఖర్జూరాలను, నెయ్యిలో నానబెట్టుకొని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం... ఖర్జూరంలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి నేచురల్ షుగర్స్ శరీరానికి కావాల్సిన తక్షణ శక్తిని అందిస్తాయి. ఇవి సులభంగా జీర్ణమవుతుంది, అంతేకాకుండా రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను సమతుల్యం చేసే శక్తి కూడా దీనికి ఉంటుంది. నెయ్యిలో నానబెట్టిన ఖర్జూరాలను తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. తరచూ వచ్చే చిన్న చిన్న వ్యాధులకు దీంతో చెక్ పెట్టొచ్చు. ఇక ఈ రెండింటిలోనూ యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.

ముఖ్యంగా గర్భిణులకు ఇదిఎంతో మేలు చేస్తుంది. సుఖ ప్రసవం కావడానికి దోహ దపడుతుంది. ఒత్తిడి, ఆందోళన, గుండె దడ వంటి సమస్యల నివారణకు కూడా నెయ్యి ఖర్జూరం బాగా ఉపయోగపడుతుంది. ఎముకలు పటిష్టంగా మార్చడంతో పాటు, గుండె ఆరోగ్యానికి ఖర్జూరాలు మేలు చేస్తాయి. ఇంతకీ ఖర్జూరాలను నెయ్యిలో ఎలా నానబెట్టాలంటే. ఇందుకోసం ముందుగా కొన్ని వితనాలు లేని ఖర్జూరాలను తీసుకోవాలి. అనంతరం స్టౌవ్ మీద ప్యాన్ పెట్టి 2 స్పూన్ల నెయ్యి వేసుకోవాలి.

నెయ్యి వేడెక్కిన తరవ్ఆత ఖర్జూరాలు వేసి కాసేపు వేయించుకోవాలి. అనంతరం చల్లారిన తర్వాత నెయ్యితో సహా గాలి చొరబడని గాజు సీసాలో స్టోర్ చేసుకోవాలి. రోజూ ఉదయం ఒకటి, రెండు ఖర్జూరాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది.

# మటన్ ఎక్కువగా తింటారా? డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందట..జాగ్రత్త



చాలా మంది ఇళ్లలో వీకెండ్ వచ్చిందంటే చాలు నాన్ వెజ్ తినాల్సిందే. ఏదైనా ఫంక్షన్, పార్టీ జరిగినా అక్కడ కూడా ఎక్కువ మంది నాన్ వెజ్ తినేందుకు ఇష్టపడుతుంటారు. అందులో ముఖ్యంగా మెజార్టీ ప్రజలు మటన్ తింటారు. మీరు కూడా మటన్ ఎక్కువగా తిన్నట్లయితే మిమ్మల్ని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ మధ్యే జరిగిన ఓ పరిశోధనలో మటన్ ఎక్కువగా తినేవారికి షుగర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని గుర్తించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.

మటన్ తినడం వల్ల శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు అందుతాయి. ఇతర పోషకాలు కూడా పుష్కలంగా లభిస్తాయి. ఫలితంగా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చన్న సంగతి అందరికీ తెలిసిందే. కానీ మటన్ పలు అనారోగ్య సమస్యలకు కూడా కారణం అవుతుందన్న సంగతి మీకు తెలసా. ముఖ్యంగా చాలా మంది తరచుగా మటన్ తింటుంటారు. వారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు నిర్వహించిన ఓ పరిశోధనలో ఈ విషయం బయటకు వచ్చింది. ఈ పరిశోధనలో భాగంగా మటన్ తినే అలవాటు ఉన్న వారిని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు 10ఏండ్లుగా పరిశీలించారు. ఈ అధ్యయనం ద్వారా వారంలో రెండు మూడుసార్లు ఏదొక రూపంలో మటన్ తినేవారిలో టైప్ 2 డయాబెటిస్ రావడానికి 15శాతం అవకాశం ఉందని తేలింది. ప్రధానంగా మటన్ లో హానికారిక శాచురేటెడ్ కొవ్వులు సహజ ఇన్సులిన్ విడుదలను అడ్డుకుంటాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అంతేకాదు ఇళ్లలోనే తయారు చేసేవాటితో పోలిస్తే పలు కంపెనీలు ప్రాసెస్ చేసి నిల్వ ఉంచిన ప్యాకేజ్డ్ మటన్ తినేవారిలో డయాబెటిస్ ముప్పు ఎక్కువగా ఉంటుందని తేల్చి చెప్పారు. మటన్ కు బదులుగా మంచి కొవ్వులు, ప్రొటీన్ కోసం చేపలు తినడ

Editor, Printed, Published and Owned by KANDADI MAHENDER REDDY, Flat No.101, USHODAYA TOWERS, IDA Jeedimetla, Quthbullapur Circle, Medchal Malkajgir District PIN : 500047 Phone : 94906 17666 , CHIEF EDITOR : CHINNABABU : 9490617567 RNI No. : Title-Code: - TELTEL12326